# EXTENSION & OUTREACH PROGRAMMES

## NSS Unit II

## 2018-19

*Copy submitted to*

**NAAC**

**Kakatiya Government College Hanumakonda**
**Telangana**

# NATIONAL SERVICE SCHEME

**KAKATIYA GOVERNMENT COLLEGE, HANUMAKONDA**

*Not me but You*

## *Certificate of Appreciation*

This is to certify that the NSS Unit II (Social Sciences) conducted the following activities during the academic year 2018-19. Paramount importance is given to involve the students in community based activities. The NSS Volunteers and Students participated in various community centric activities such as Swachh Bharat, Haritha Haram (Massive Plantation), Preparation of Clay Vinayakas, Temple and Traffic duties, Gender sensitization programmes, Voter awareness programmes, Blood donation, Awareness on open defecation, AIDS awareness, Jalashakthi Abhiyan, Winter Village Special Camps etc. We appreciate the Social service of NSS Unit.

**Place: Hanumakonda**

KAKATIYA GOVT. COLLEGE
College Code: 006
Hanamkonda, Warangal.

PRINCIPAL
KAKATIYA GOVT COLLEGE
Hanamkonda.

# INTERNATIONAL DAY OF YOGA

## 21-06-2018

{Collaboration with Nehru Yuva Kendra, Ministry of Youth Affairs and Sports}

The United Nations General Assembly has declared 21st June as **International day of Yoga**. The Govt. of India has decided to celebrate the day in a befitting manner and the Ministry of Youth Affairs & Sports has directed NSS Organization to organize various programmes to mark the event on 21 June 2018 as International Day of Yoga.

In this context, All NSS Units of KGC Hanamkonda observed this programme in a befitting manner and all the NSS volunteers and Faculty Members participated in the International Yoga Day celebrations. The Yoga Guru Jeevan Kumar instructed the students and faculty members to do Yogasanas




Dr. V. Vijayalakshmi Principal of the college and NSS UNIT II (Social Sciences) Programme Officer P. Shankaraiah Observed the event



Felicitation to YogaGuru Jeevan Kumar



The Principal Dr. Vijayalakshmi and faculty members' participation in Yoga day

## News coverage



**విద్యానగర్, న్యూస్‌టుడే** : హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ వి.విజయలక్ష్మి మాట్లాడుతూ.. నిత్యం యోగా చేస్తే మంచి ఆరోగ్యంతోపాటు ప్రశాంతత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి.సురేష్ బాబు, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకులు పి.శంకరయ్య, ఎం.సోమయ్య పాల్గొన్నారు.

### కేడీసీలో...

**కేయూ క్యాంపస్:** హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరిపారు. యోగా గురువు ఫిజిక్స్ అధ్యాపకుడు టి.జీ వన్‌కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడగా అధ్యాపకులు సోమయ్య, హిమబిందు, మురళీధర్, గణేశ్,రమణరావు, చిన్న, వెంకటరమణ, మాధవి, స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

Fri, 22 June 2018
epaper.andhrajyothy.com/c/

### కేడీసీలో..

**కేయూ క్యాంపస్:** హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి, యోగా గురువు తొటపెల్లి పవన్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ సురేష్‌బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పల్లెర్ల శంకరయ్య, సోమయ్య, మేకల హిమబిందు, అధ్యాపకులు మురళీధర్, గణేష్, రమణరావు, డాక్టర్ చిన్నా, వెంకటరమణ పాల్గొన్నారు.

News of the Yoga event published in Andhrajyothi and News Today E papers on 22-06-2018

## NSS - SHRAMADANAM

## 12-07-2018

The NSS UNIT II Volunteers cleaned the campus under the supervision of P. Shankaraiah, NSS Programme Officer on 12-07-2018. The Principal Dr. P. Venkateshwarlu encouraged the students to participate in community service.



కేడీసీలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల శ్రమదానం

పిచ్చి మొక్కలను తొలగిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు

విద్యారణ్యపురి: హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్ ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో వలంటీర్లు శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఆ కళాశాల ఆవరణ పరిసర ప్రాంతంలో వలంటీర్లు చెత్తాచెదారం పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆ కళాశాల ప్రిన్సిపాల్ పాము వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వలంటీర్లు విద్యతో పాటు శ్రమవిలువను గుర్తించి సామాజిక సేవా దృక్పథంతో ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీ వైస్ ప్రిన్సిపాల్ సురేష్‌బాబు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు పల్లెర్ల శంకరయ్య, అధ్యాపకులు రాంభాస్కరరాజు, మురళీధర్, రాజు, సీనియర్ వలంటీర్లు నర్సింహారావు, రామారావు, మౌనిక, తులసి, అనిల్, భాస్కర్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Fri, 13 July 2018
https://epaper.sakshi.com/c/30300277




The Principal Dr. P. Venkateshwarlu appreciating the volunteers for their voluntary work on 12-07-2018

# SWACHH BHARATH – SRAMADHANAM

**17-07-2018**

{Collaboration with Community}

NSS Unit II (Social Sciences) Participated in Swachh Bharath and cleaned the weed plants in the campus on 17-07-2018. They also cleaned the drainages of Kakaji colony as a part of community service. Dr. P. Venkateshwarlu Principal of the college, NSS UNIT II Programme officer P. Shankaraiah and students of Social Sciences Sections & NSS volunteers participated in the Programme.

## NEWS COVERAGE

### కేడీసీలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల శ్రమదానం



పిచ్చి మొక్కలను తొలగిస్తున్న వలంటీర్లు

విద్యారణ్యపురి: హన్మకొండలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ రెండు యూనిట్ల ఆధ్వర్యంలో మంగళవారం శ్రమదానం చేశారు. ఆ కళాశాల మైదానంలో పెరిగిన పచ్చిగడ్డిని, పిచ్చిమొక్కలను తొలగించారు. స్టేడియం కళాశాల మధ్య కూలిపోయిన ప్రహరీ గోడ స్థలంలో ముళ్లకంచెను నిర్మించారు. ఈ కార్యక్రమంలో కేడీసీ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పి.శంకరయ్య, ఎం.సోమయ్య, రాంబాబు, అధ్యాపకురాలు నీరజ, సీనియర్ వలంటీర్లు మాతృదేవి.కావేరి కోటేశ్వర్‌రావు, భరత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Wed, 18 July 2018
epaper.sakshi.com/c/30424307

### కేడీసీలో ఎన్‌ఎస్‌ఎస్ శ్రమదానం

కేయూ క్యాంపస్, జూలై 17 : హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ(కేడీసీ), పీజీ కళాశాలలో మంగళవారం జాతీయ సేవ పథకం(ఎన్ఎస్ఎస్) విద్యార్థులు శ్రమదానం చేశారు. కళాశాల ఆట మైదానంలో పిచ్చి గడ్డి మొక్కలను తొలగించారు. స్టేడియం కళాశాల మధ్యలో కూలిపోయిన ప్రహరి గోడ స్థలంలో ముళ్ళ కంచే నిర్మించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు, ప్రోగ్రాం ఆఫీసర్ పి.శంకరయ్య, ఎం.సోమయ్య, అధ్యాపకులు నీరజన, సీనియర్ వలీంటర్లు మాతృదేవి, కావేరి, కోటేశ్వర్‌రావు, భరత్, తిరుపతి, సాయికుమార్, పవన్, రాజు, నాగరాజు, చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ సహాయకులు చిహూర్ భాస్కర్ పాల్గొన్నారు.



శ్రమదానంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

ఆంధ్రజ్యోతి Wed, 18 July 2018
epaper.andhrajyothy.com/c/30424178

**SWACHH BHARATH IN KDC**

News coverage of the event Shramadan in Sakshi and Andhrajyothi e papers published on 18-07-2018.

**SWACHH BHARATH PROGRAMME IN KGC**

# SWACHH BHARATH PROGRAMME IN KGC

## 28-07-2019

All NSS Units conducted Swatch Bharath programme and cleaned the surroundings of college. The **Swachh Bharat** Abhiyan is the most significant cleanliness campaign by the Government of India. On this occasion, Dr. P. Venkateshwarlu explained the Gandhian concept of cleanliness and instructed the students to use dustbins for dumping the waste material. The NSS Programme officers P. Shankaraiah, Dr. Somaiah, Dr. M. Rambabu, all faculty members and students were part of the programme.

## NEWS COVERAGE



**కేడీసీలో స్వచ్ఛభారత్**

విద్యారణ్యపురి: హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేడీసీలో పరిసరాలను శుభ్రం చేశారు. ముళ్లపొదలను తొలగించారు. ఈ కార్యక్రమంలో కేడీసీ ప్రిన్సిపాల్ పాము వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎం.సోమయ్య, పల్లెర్ల శంకరయ్య, రాంబాబు, అధ్యాపకులు కె.మల్లేశం, మధుసూదన్‌రెడ్డి, వినోదరావు, మురళీధర్, సీనియర్ వలంటీర్లు వాసుదేవ్, వంశీ, సురేష్‌నాయక్, నేహాష్, అకిల్‌రెడ్డి పాల్గొన్నారు.

సాక్షి Sun, 29 July 2018
epaper.sakshi.com/c/30712404

News coverage of the Swachh Bharath event published in Sakshi E paper on 29-07-2018

# PLANTATION PROGRAMME

## 09-08-2018

### {Collaboration with Ministry of Forest and Environment Telangana State}

All NSS Units volunteers and students participated in Telangana Government prestigious programme for massive plantation in the state. It was planned to plant 1 crore plants on 09-08-2018 in this 4 round of Haritha Haram. In this connection, the entire NSS Units of KGCH jurisdiction implemented the programme with cooperation from all the government departments, NGO's and other concerned.

On 9th July 2018, all the NSS volunteers of the respective NSS Units of KGC Hanamkonda involved and planted saplings in the College Campus. Warangal West MLA Sri Vinay Bhaskar Attended as Chief Guest of the Programme. NSS UNITs programme officers P. Shankaraiah, Dr. M. Somaiah, Dr. M. Rambabau motivated the students to involve in the programme.

### News Coverage



**కేడీసీలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే వినయ్**

**కేయూక్యాంపస్,ఆగస్టు 10:** హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ మొక్కలు నాటారు. 4వ విడుత హరితహారంతో భాగంగా వినయ్‌భాస్కర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాక వెంకటేశ్వర్లులు ఎన్‌ఎస్‌ఎస్ కళాశాల యూనిట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ మాట్లాడారు. సీకేఎం, ఎల్‌బీ, ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు గ్రీన్‌ఛాలెంజ్ విసిరారు. రాష్ట్రంలో అడవుల శాతాన్ని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ మర్రి యాదవరెడ్డి, స్థానిక కార్పొరేటర్ వేముల శ్రీనివాస్‌పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్

ఆంధ్రజ్యోతి Sat, 11 August 2018 epaper.andhrajyothy.com/c/31113947

MLA D. Vinayabhaskar , Kazipet West City involving in Plantation - News coverage of the programme in Andhra Jyothi E paper on 10-08-20218

## TRAINING ON MOBILE APP FOR CITIZEN'S FEEDBACK

**23-08-2019**

{Collaboration with District Rural Development Agency Warangal}

The District Rural Development Agency of Warangal District provided 'Training for NSS Volunteers to use Mobile App for Citizen Feedback' as a part Swatch Servakshan programme. Total 72 NSS Unit II Volunteers participated in the training programme. The Programme Officer P. Shankaraih guided the students to utilize the opportunity.

### స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు శిక్షణ




**శిక్షణలోపాల్గొన్న కేడీసీ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు**

విద్యారణ్యపురి: వరంగల్‌అర్బన్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గురువారం హన్మకొండలోని జిల్లా యూత్ హాస్టల్‌లో స్వచ్ఛసర్వేక్షణ్‌లో జిల్లాను దేశంలోనే ప్రథమస్థానం ఉంచాలనే లక్ష్యతో వరంగల్ డిగ్రీ కళాశాలల జాతీయ సేవాపథకం వలంటీర్లకు మొబైల్ యాప్ ద్వారా సిటిజిన్ ఫీడ్‌బ్యాక్ విధానం గురించి శిక్షణ ఇచ్చారు. ఈశిక్షణలో హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి 72 మంది వలంటీర్లు పాల్గొన్నారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో కేడీసీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు శంకరయ్య, సోమయ్య, డాక్టర్ రాంబాబు ,వలంటీర్లు పాల్గొన్నారు.

సాక్షి Fri, 24 August 2018
epaper.sakshi.com/c/31573241

News coverage of the training in SAKSHI E Paper on 24-08-2018

# ONE-DAY WORKSHOP ON USE OF INFLIBNET N-LIST E-RESOURCES

## 29-08-2019

The department of Library Science conducted a Workshop on Use of INFLIBNET, N-LIST and E Resources on 29-08-2019. The Librarian P. Shankaraiah explained the uses of E resources for career development. He also explained how to register the names in N List.

He explained that in KGC Library 20.156 books, 36 National and state Newspapers, 33 Lakhs e books and 6000 e papers are available. Principal urged the student to use the library facilities. Dr. P. Venkateshwarlu, Principal, other faculty members and students gained the knowledge through this programme.




NSS Unit II Programme Officer P. Shankaraiah creating awareness on Library Resources

## News Coverage

# విద్యార్థి జీవితంలో లైబ్రరీలు కీలకం

విద్యారణ్యపురి: విద్యార్థి జీవితంలో కళాశాల గ్రంథాలయాలు కీలకమని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం హన్మకొండలోని కేడీసీలోని సమాచార శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో నూతన విద్యార్థులకు గ్రంథాలయ, 'నేషనల్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫర్ స్కాలర్లీ కంటెంట్ ఎన్‌లిస్టు' పై అవగాహన కార్యక్రమం జరిగింది. లైబ్రేరియన్ పల్లెర్ల శంకరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలో జ్ఞానంతో సమానమైంది ఏది లేదని జ్ఞానం పొందేందుకు విద్యాలయ గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్‌బాబు, స్టాఫ్ సెక్రటరీ బి.మురళీధర్, అధ్యాపకులు మసూద్ ఆహ్మద్ మహమూద్, సత్యనారాయణ, భాస్కర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు

సాక్షి Thu, 30 August 2018
epaper.sakshi.com/c/31696924

News coverage of Workshop published in Sakshi E paper on 30-8-2018

# విద్యార్థుల జీవితాన్ని తీర్చిదిద్దడంలో గ్రంథాలయాలే ప్రధానం

### కేడీసీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు

**కేయూ క్యాంపస్, ఆగస్టు 29:** విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో గ్రంథాలయాల పాత్ర ప్రధానమని హన్మకొండ కేడీసీ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ పాము వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం కళాశాలలో గ్రంథాలయ, నేషనల్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ స్కాలర్లీ కంటెంట్ (ఎన్-లిస్టు) ఆధ్వర్యంలో విద్యార్థులు గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.

కళాశాల లైబ్రేరియన్ పల్లెర్ల శంకరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడారు. ప్రపంచంలో జ్ఞానంతో సమానమైనది ఏదీ లేదన్నారు. కేడీసీలో 1300మంది అడ్మిషన్లు తీసుకున్నారన్నారు. కళాశాల గ్రంథాలయంలో అన్నిసౌకర్యాలను కల్పిస్తామన్నారు. గ్రంథాలయ సంఘం సభ్యులు ఎస్.కమలాకర్ ఎన్-లిస్టుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ సురేశ్‌బాబు, ఐక్యూఏసీ కన్వీనర్ బి.సురేశ్‌బాబు, అధ్యాపకులు మురళీధర్, మసూద్, సత్యనారాయణ, భాస్కర్, విజయ్, విద్యార్థులు రాకేశ్, పవన్, అనిల్, మౌనిక, తులసి, అర్ష ఆఫ్రీన్, రాజ్‌కుమార్, శ్రీరామ్, జీవన్‌పాల్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు

ఆంధ్రజ్యోతి Thu, 30 August 2018
epaper.andhrajyothy.com/c/31696347

News coverage of the workshop published in Andhrajyothy e paper on 30-08-2018

# TEACHERS DAY CELEBRATIONS

## 05-09- 2018

All NSS units in the college celebrated ***'Teacher's Day'*** on September 5$^{th}$ to commemorate the services of Dr. Sarvepalli Radhakrishan on his Birth Anniversary. Dr. P. Venkateshwarlu Principal, the faculty members, students and NSS Volunteers participated in the Programme and offered floral tribute to the legendary person.




Dr. P. Venkateshwarlu Principal and all Faculty members along with students paid tribute to Sarvepally RadhaKrishnan on 05-09-2018

## KERALA FLOOD RELIEF FUND DONATED TO COLLECTOR

### 06-09-2018

The NSS Unit I, II, III volunteers raised the funds for Kerala Flood relief from 21-08-2018 to 06-09-2018 and collected fund of Rs: 10000. The Programme officers Dr. M. Rambabu, Dr. Somaiah and P. Shakaraiah handed over the check to the District collector Prashanth Jeevan Patel on 06-09-2018 at Collector Chamber.



18 ఆంధ్రజ్యోతి
వరంగల్ అర్బన్ • శుక్రవారం 7 సెప్టెంబరు 2018
www.andhrajyothy.com

వరంగల్

**కేరళ వరద బాధితులకు సహాయం**

**కేయూ క్యాంపస్, సెప్టెంబరు 6:** కేరళ వరద బాధితులకోసం హన్మకొండ కేడీసీ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, అధ్యాపకులు సహాయం అందజేశారు. ఈ మేరకు కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌కు విద్యార్థులు, అధ్యాపకులు సేకరించిన రూ.10 వేల చెక్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పాక వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ సురేశ్‌బాబు, సంజీవయ్య, చిన్న, రమేశ్, వలీంటర్లు అఖిల్‌వర్మ, అరుణ్‌రాజ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

చెక్‌ను కలెక్టర్‌కు ఇస్తున్న కేడీసీ అధ్యాపకులు

ఆంధ్రజ్యోతి Fri, 07 September 2018
epaper.andhrajyothy.com/c/32134421

News coverage of Kerala fund donation published in Andrajyothy E paper on 07-09-2018

# NSS ORIENTATION PROGRAMME

## 12-09-2018

The NSS UNIT II (Social Sciences) participated in NSS Orientation Programme conducted by all units of NSS. The NSS UNIT II motivated the Social Sciences section students to involve in social service program. While Speaking to the students, Dr. P. Venkateshwarlu Principal Stressed the importance of social responsibility and community services.

The Principal also mentioned the services of former NSS programme officers Dr. Victor and Dr.R. Sravankumar who were honored with the Prestigious Presidential awards for their social service. The NSS Programme Officers acted as facilitators of the programme. Total 350 students from all sections were present in the program.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు

**సమాజసేవతో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం**

**కేడీసీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు**

**రెడ్డికాలనీ, సెప్టెంబర్ 12:** సమాజ సేవతో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం ఏర్పడుతుందని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం కళాశాల జాతీయ సేవా పథకం మూడు యూనిట్లు సంయుక్తంగా నూతన వలంటీర్లకు అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కేడీసీలో వలంటీర్లు సమాజ సేవలో ముందుంటారని, జాతీయస్థాయి రెండు ఇందిరాగాంధీ ఎన్ఎస్ఎస్ అవార్డులు సొంతం చేసుకున్న ఘనత కళాశాలకు ఉందన్నారు. స్వచ్ఛ కళాశాలగా మార్చేందుకు ప్రతీ వలంటీర్ కృషి చేయాలన్నారు. జిల్లా మాజీ ఎన్ఎస్ఎస్ అధికారి కూతురు సత్యనారాయణ, ప్రోగాం అధికారులు పల్లెర్ల శంకరయ్య, ఎం సోమయ్య, డాక్టర్ రాంబాబు, సీహెచ్ భాస్కర్, శిరీష, శృతి, గంద్రకోట అనిల్, విజయ్‌కుమార్, నాగరాజు, శ్రీకృష్ణ, మనోజ్, అరుణ్‌రాజ్, పార్వేజ్, శిరీష, అనూష పాల్గొన్నారు.

Thu, 13 September 2018
epaper.ntnews.com/c/32134179



**సమాజ సేవతోనే విద్యార్థుల్లో సంపూర్ణ వికాసం**

**ఎన్ఎస్ఎస్ మాజీ అధికారి కె.సత్యనారాయణ**

**కేయూ క్యాంపస్, సెప్టెంబరు 12 :** సమాజ సేవతోనే విద్యార్థుల్లో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం ఏర్పడుతుందని ఎన్ఎస్ఎస్ మాజీ అధికారి కె.సత్యనారాయణ అన్నారు. బుధవారం హన్మకొండ కేడీసీలో జాతీయ సేవా పథకం మూడు యూనిట్ల ఆధ్వర్యంలో సంయుక్తంగా నూతన వలంటీర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సత్యనారాయణ హాజరై మాట్లాడారు. విద్యార్థులు సేవా కార్యక్రమాలతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, గ్రామీణ సమస్యల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు పల్లెర్ల శంకరయ్య, ఎం.సోమయ్య, డాక్టర్ రాంబాబు, సీహెచ్ భాస్కర్, శిరీష, శృతి, గంద్రకోట అనిల్, విజయ్‌కుమార్, నాగరాజు, శ్రీకృష్ణ, మనోజ్, అరుణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఎన్ఎస్ఎస్ మాజీ అధికారి సత్యనారాయణ

ఆంధ్రజ్యోతి Thu, 13 September 2018
epaper.andhrajyothy.com/c/32134121

News coverage of NSS Orientation Programme in Andhra jyothy and Namesthe Telangana on 13-09-2018

# VOTER AWARENESS AND ENROLMENT PROGRAMME

## 19-09-2018

### {Collaboration with Revenue Department, Hanamkonda}

Voter awareness programme was held at Kakatiya Government college, Hanamkonda on 19-09-2018 in collaboration with Revenue Department,Warangal District. This meeting was graced by Hanamkonda Mandal Revenue Officer (Tahasildar) Khaja Moiddin.

Being an ID college and having District Resource Centre, KGC Hanamkonda was selected as nodal college to create voter awareness among the people for coming up Telangana State Elections. The Principal, Dr. P. Venkateshwarlu and Programme officers Dr. M. Rambabu , N. Shankaraiah and students were present in the program.




NSS UNIT I (Sciences) Programme officer, Dr. Rambabu giving information on Voter's Enrollment on 19-09-2018 in Seminar Hall.

All the NSS Units volunteers of KGC Hanamkonda motivated the students to enroll their names in voter's list. The Programme officer P. Shankaraiah, Dr. M. Rambabu, Dr. M. Somaiah and volunteers enrolled the names in the forms on 19-09-2018.




Programme Officer P. Shankaraiah with NSS Volunteers in Voter's enrollment drive



Students enrolled their names by filling the forms.

# ఓటు హక్కు నమోదులో నిర్లక్ష్యం వద్దు

**హన్మకొండ తహసీల్దార్ ఖాజామోయినొద్దీన్**

**కేయూక్యాంపస్, సెప్టెంబరు20:** ఓటు హక్కును 18 ఏళ్ల నిండిన యువత నమోదు చేసుకునే విషయంలో ఆలసత్వం ప్రదర్శించ వద్దని హన్మకొండ తహసీల్దార్ ఖాజామొయినొద్దీన్ పిలుపునిచ్చారు. గురువారం హన్మకొండ కేడీసీలో జరిగిన ఓటరు నమోదు- అవగాహన సమావేశం కళాశాల ప్రిన్సిపాల్ పాము వెంకటేశ్వర్లు అధ్యక్షత జరిగింది.

ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ఓటరు నమోదు నిరంతరం ప్రక్రియని 18ఏళ్ల నిండిన వారందరూ ఎప్పుడైన నమోదు చేసుకోవాలన్నారు. ఓటింగ్‌లో ఆర్థిక ప్రలోభాలకు లోనుకాకుండా మంచి వారిని ఎన్నుకోవాలన్నారు. చట్టసభల్లో మంచి వారికి అవకాశం ఇవ్వాలన్నారు. ప్రిన్సిపాల్ పాక వెంకటేశ్వర్లుమాట్లాడుతూ.. తమ కళాశాలల్లో 3 వేల మంది విద్యార్థులుండగా వీరందరిలో అందరికీ ప్రతి విద్యార్థికి ఓటు హక్కును నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల ఎన్నికల అవగాహన నోడల్ అధికారి పల్లెర్ల శంకరయ్య మాట్లాడుతూ. ఇప్పటి వరకు ఆల్‌లైన్ ప్రక్రియ 20, దరఖాస్తు ప్రక్రియ ద్వారా మరో 216 దరఖాస్తులు విద్యార్థులతో పూరించి అధికారులకు అందజేసినట్లు పేర్కొన్నారు. కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు ఎం.సోమయ్య, రాంబాబు, రాజనీతిశాస్త్రం అధ్యాపకులు కె.కవిత, ఎ.మధుసూదన్‌రెడ్డి, కళాశాల స్టాఫ్‌క్లబ్ సెక్రటరీ మురళీధర్, అధ్యాపకులు చిన్న, సీనియర్ వలంటీర్లు గండ్రకోట అనిల్, సుమతి, మౌనిక, తులసి, రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ ఖాజామోయినొద్దీన్

ఆంధ్రజ్యోతి Fri, 21 September 2018
https://epaper.andhrajyothy.com/c/32401738

News coverage of Voter’s awareness programme published in Andhrajyothi E paper on 21-09-2018

# ప్రజాస్వామ్య ప్రక్రియలో మంచి నాయకులను ఎన్నుకోవాలి

రెడ్డికాలనీ : ప్రజాస్వామ్య ప్రక్రియలో మంచి నాయకులను ఎన్నుకోవాలని హన్మకొండ తహసీల్దార్ ఖాజామోహినుద్దీన్ విద్యార్థులకు సూచించారు. జాతీయ సేవా పథకం కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఓటరు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ పాము వెంకటేశ్వర్లు అధ్యక్షత జరిగిన సదస్సులో ముఖ్యఅతిథిగా ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రత్యేక డ్రైవ్ ద్వారా ప్రతి కళాశాలలోల విద్యార్థులను ఓటర్లుగా నమోదు చేస్తున్నామని తెలిపారు. 18 సంవత్సరాల నిండిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రత్యేక అతిథులుగా పాల్గొన్న కళాశాల రాజనీతిశాస్త్ర అధ్యాపకులు, కవితా, ఏ మధుసూదన్‌రెడ్డి భారత ప్రజాస్వామ్యం, ఎన్నికలు, ఓటు హక్కు ప్రాధాన్యత గురించి వివరించారు. అనంతరం 18 సంవత్సరాలు నిండిన విద్యార్థిని విద్యార్థులకు ఫాం-6లను అందించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు సోమయ్య, శంకరయ్య, రాంబాబు, వలంటీర్లు రామారావు, సోహైల్, వంశీ పాల్గొన్నారు.

వరంగల్ Thu, 20 September 2018
epaper.ntnews.com/c/32402210

News coverage of voter’s awareness programme published in Namasthe Telangana E Paper on 20-09-2018

## SWACHH BHARATH AWARNESS RALLY

### 20-09-2018

### {Collaboration with Greater Warangal Municipal Corporation}

The NSS Units of Kakatiya Government College participated in Swatch Bharath Awareness Rally on 20-09-2018 in Hanamkonda Town. Sri Goutham IAS, Greater Warangal Municipal Commissioner, Dr. Jyothy Coordinatior NSS Cell, Kakatiya University and NSS Programme officers Dr. Rambabu, Dr. Somaiah, P. Shankaraiah , faculty members, volunteers and student participated in the programme. All participants walking in the streets created awareness about Swatch Bharat.



Swachh Bharat Awareness Rally on 20-09-2018 with GWMC Commissioner Sri. Goutham, IAS and Dr. Jyothy Coordinator NSS Cell, Kakatiya University




NSS volunteers and students participated in Field publicity on Swatch Bharath

## News coverage in Andhra Jyothy E paper on 21-09-2018



**'స్వచ్ఛభారత్'**

**ప్రచారంలో 'కేడీసీ' వలంటీర్లు**

**అభినందించిన కమిషనర్ గౌతమ్**

కేయూక్యాంపస్, సెప్టెంబరు 20 : స్వచ్ఛ భారత్ సింపోజియం ర్యాలీలో పాల్గొన్న హన్మకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లను గ్రేటర్ కమిషనర్ గౌతమ్ అభినందించారు. గురువారం భరత్ అభియాన్ సింపోజియం కార్యక్రమంలో భాగంగా వలంటీర్లు, కమిషనర్ హన్మకొండలోని నయీంనగర్, లష్కర్‌సింగారం, ప్రాంతాల్లో కేడీసీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పల్లెర్ల శంకరయ్య, పబ్లిసిటీ అధికారి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో కమిషనర్ గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వలంటీర్ గండ్రకోట అనిల్, సుమతి, మౌనిక, రాజు, ప్రభు, చందూ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 21 September 2018 https://epaper.andhrajyothy.c

The Programme Officer P. Shankaraiah received Memento for NSS Unit II (Social Sciences) contribution in creating the awareness on Swatch Bharath – News publishe in Andhrajyothi E paper

# VOTER AWARNESS RALLY

## 24-09-2018

### {Collaboration with NCC Cell, Kakatiya University Telangana}

All the NSS units of Kakatiya Government College in collaboration with NSS Cell, Kakatiya University created awareness by participating in Voter's awareness Rally on 24-09-2018 in Hanamkonda Town. The Rally was conducted from KU Police station to Hanamkonda Petrol pump.

The Vice Chancellor of Kakatiya University inaugurated the Rally by waving the flag. The NSS Cell coordinator, Dr. Jyothi, NSS Programme officers P. Shankaraiah, Dr. Rambabu, Dr. Somaiah along with students participated in the programme. Total 750 students were present in the Rally.



The Vice Chancellor of Kakatiya University Dr. Sayanna, NSS Cell Programme Officer Dr. Jyothi , NSS Programme officer P. Shankaraiah motivated the students to participate in Rally on 24-09-2018

## News coverage

# ఓటుహక్కుపై కెయూ ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ర్యాలి




కేయూలో ఎన్ఎస్ఎస్ ర్యాలీని ప్రారంభిస్తున్న వీసీ సాయన్న

**కేయూక్యాంపస్, సెప్టెంబరు 24:** ఓటుహక్కు అవగాహన(సెప్టెంబరు 24న) కార్యక్రమాన్ని పురస్కరించుకుని సోమవారం కేయూ నుంచి హన్మకొండ పెట్రోల్‌పంపు వరకు కేయూ జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) వలీంటర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కేయూ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఆర్.సాయన్న వర్సిటీ ఎన్ఎస్ఎస్ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ సాయన్న మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన వారందరూ తప్పనిసరిగా ఓటరుగా తమ పేరు నమోదు చేసుకుని ఓటుహక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.జ్యోతి అధ్వర్యంలో జరుగగా ఆర్డీవో వెంకారెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్.ప్రవీణ్‌కుమార్, పల్లెర్ల శంకరయ్య, రాజబాబు, రాజు, మాధవి, రజిత, సుశీల, అరుణ, సత్యనారాయణ, డాక్టర్ కళాహస్తి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 25 September 2018
https://epaper.andhrajyothy.com/c/32515566

News Published on Voter's awareness Rally in Andhrajyothi E Paper

గురువారం 6 డిసెంబరు 2018

# ఓటుహక్కుపై అవగాహన సదస్సు




ప్రదర్శన నిర్వహిస్తున్న వలంటీర్లు

**కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కాకతీయ విశ్వవిద్యాలయం జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో ఓటు హక్కుపై బుధవారం కేయూలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఓటు హక్కును అందరు వినియోగించుకోవాలని కోరుతూ వలంటీర్లు క్యాంపస్‌లోని ఆడిటోరియం నుంచి కేయూ వాణిజ్యశాస్త్ర కళాశాల వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వాణిజ్యశాస్త్రం సెమినార్‌హాల్లో సమావేశాన్ని నిర్వహించారు. కేయూ ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం సమన్వయకుడు డాక్టర్ ఎస్. జ్యోతి అధ్యక్షతన జరిగన కార్యక్రమంలో కేయూ చరిత్ర విభాగం అధ్యక్షుడు ఆచార్య కె.విజయబాబు ప్రసంగిస్తూ.. అందరు ఓటును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నిర్భయంగా, స్వచ్ఛందంగా ఓటు వేయాలని చెప్పారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దన్నారు.

## 500 మంది వలంటీర్ల సేవలు..

ఈ ఎన్నికల్లో కేయూ పరిధిలోని 363 యూనిట్లను 500 మంది వలంటీర్లు ఎన్నికల ప్రక్రియలో సేవలు అందిస్తారని జ్యోతి చెప్పారు. ఓట్లు వేయడానికి వచ్చే దివ్యాంగులకు, వృద్ధులకు సహాయాన్ని అందిస్తారని తెలిపారు. ప్రోగ్రాం అధికారులు వీరికి నాయకత్వం వహిస్తారని అన్నారు. ఓటు ప్రాధాన్యాన్ని వివరిస్తూ అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు పి.శంకరయ్య, డి.రవి, సోమయ్య, రాంబాబు, తిరుపతి, సుశీల, తిరుపతి, ఏ.రాజు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

News coverage on Voter’s awareness Rally Published in Eenadu E Paper

## DISTRICT LEVEL DECLAMATION CONTEST ON PATRIOTISM AND NATION BUILDING

### 01-10-2018

{Collaboration with Nehru Yuva Kendra Ministry of Youth Affairs & Sports}

The Nehru Yuva Kendra, Ministry of Youth Affairs and Sports organized District level Declamation contest on ***‘Patriotism and Nation Building’*** on 01-10-2018 in Seminar Hall. The NSS Unit II (Social Science) Programme officer acted as a facilitator of the programme. Total 150 students from different places of Warangal District participated in the programme.

**ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు పోటీలు**

**విద్యానగర్, న్యూస్ టుడే :** నేటితరం యువత దేశభక్తిని పెంపొందించుకోవాలని హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి. సురేష్‌బాబు అన్నారు. నెహ్రూ యువ కేంద్రం వరంగల్ ఆధ్వర్యంలో దేశభక్తి-జాతి నిర్మాణం అనే అంశంపై హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాలలో ఉమ్మడి జిల్లా స్థాయి ఉపన్యాస పోటీని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ.. ప్రపంచంలో ఏ దేశానికి లేని యువ వనరులు మన దేశంలోనే ఉన్నాయని, వీటిని సరిగా ఉపయోగిస్తే మన దేశం అభివృద్ధి సాధిస్తుందన్నారు. యువ కేంద్రం సమన్వయకులు ఎస్.మనోరంజన్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉన్న ప్రతిభ పాటవాలను వెలికితీసేందుకు ఈ పోటీలు దోహదపడతాయన్నారు. ఈ పోటీలో ఉమ్మడి జిల్లాలోని పలు కళాశాలల విద్యార్థులు పాల్గొనగా ప్రథమ బహుమతిని ఎస్. ప్రభుజ్యోత్‌కౌర్ (పింగళి ప్రభుత్వ మహిళా కళాశాల, హన్మకొండ), ద్వితీయ పి.స్పందన (ప్రభుత్వ డైట్ కళాశాల వరంగల్) తృతీయ బహుమతిని జి.శ్రుతి (ఎల్‌బీ కళాశాల, వరంగల్ ) సాధించారు. ఈ పోటీకి న్యాయనిర్ణేతలుగా అధ్యాపకులు డాక్టర్ కె.సత్యనారాయణ, డాక్టర్ పి.వేణుమాధవ్, డాక్టర్ హెచ్.రమాదేవి వ్యవహరించగా, కార్యక్రమంలో కేడీసీ అధ్యాపకులు కె.సోమయ్య, బి.మురళీధర్, పి.శంకరయ్య, యువ కేంద్రం సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి బహుమతి అందిస్తున్న కేడీసీ వైస్ ప్రిన్సిపల్ సురేష్‌బాబు, తదితరులు

The Coordinator of Nehru Yuva Kendra, Warangal Dr. S. Manoranjan presenting the certificates and prizes to Winners on 01-10-2018

# 150 BIRTH DAY CELEBERATION OF GANDHIJI

## 05-10-2018

### {Collaboration with Nehru Yuva Kendra Ministry of Youth Affairs & Sports}

The NSS Unit II (Social Sciences) in collaboration with (NYK) Nehru Yuva Kendra, Ministry of Youth Affairs and Sports organized District level Elocution & Essay competitions on the eve of 150th Birth Anniversary of Gandhi on the topic of ***"The Relevance of Gandhism for present youth"*** in English, Hindi and Telugu Languages. The degree students from different places of Warangal District participated in the Prgramme.

The coordinator of NYK Dr. Manoranjan, The principal Dr. P. Venkateshwarlu, The Programme officers P. Shankaraiah, Dr. M. Rambabu, Dr. Somaiah, Faculty members and participants were present in the programme. The Students of KGC participated in a Rally from college to Public garden of Hanamkonda and garlanded the Gandhi's Statue.

## News coverage on 150 Birth day of Gandhiji



**కేడీసీలో నేడు వ్యాసరచన పోటీలు**

**కేయూ క్యాంపస్, అక్టోబరు 4:** హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఈనెల 5న 'గాంధీజీ జీవితం-మానవాళికి సందేశం' అనే అంశంపై వ్యాసరచన, అలాగే 'గాంధీ తత్వం ఆలోచన విధానం నేటి తరానికి వర్తింస్తుందా' అనే అంశంపై వకృత్వ పోటీలు నిర్వహిస్తామని కేడీసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు, నెహ్రూ యువకేంద్రం కోఆర్డినేటర్ ఎన్ఎస్ మనోరంజన్‌లు,ఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పల్లెర్ల శంకరయ్య, సోమయ్యలు తెలిపారు. గాంధీ 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కళాశాలలో ఉదయం 11గంటలకు విద్యార్థులకు పోటీలు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేస్తామని ప్రకటించారు. మరిన్ని వివరాలకు 94413-32696, 99948- 048949 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఆంధ్రజ్యోతి Fri, 05 October 2018 https://epaper.andhrajy

**నేడు కేడీసీలో జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలు**

విద్యారణ్యపురి: హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 5న (నేడు) గాంధీ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఉదయం 11 గంటలకు జిల్లాస్థాయి డిగ్రీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. 'తెలుగు భాషలో గాంధీ జీవితం- మానవవాళి సందేశం 'అనే అంశంపై వ్యాసరచన, గాంధీతత్వం, ఆలోచన విధానం నేటితరానికి వర్తిస్తుందా అనే అంశంపై వక్తృత్వ పోటీలను నిర్వహించనున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. నెహ్రూ యువ కేంద్రం ఎన్ఎస్.మనోరంజన్ చేతులమీదుగా బహుమతులు అందజేయనున్నట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు పి శంకరయ్య, ఎం సోమయ్య, రాంబాబు గురువారం తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు పాల్గొనాలని సూచించారు.

సాక్షి Fri, 05 October 2018 epaper.sakshi.com/c/32846635

**నేడు కేడీసీలో వ్యాసరచన, ఉపన్యాస పోటీలు**

రెడ్డికాలనీ : హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం, నెహ్రూ యువకేంద్రం సంయుక్తంగా గాంధీ 150వ జయంతిలో భాగంగా శుక్రవారం ఉదయం 11 గంటలకు పూర్వ వరంగల్ జిల్లాస్థాయి డిగ్రీ విద్యార్థులకు తెలుగుభాషలో 'గాంధీ జీవితం-మానవాళికి సందేశం' అనే అంశంపై వ్యాసరచన, 'గాంధీతత్వం, ఆలోచన విధానం నేటి తరానికి వర్తిస్తుందా?' అనే అంశంపై ఉపన్యాస పోటీలను ఏర్పాటు చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పాము వెంకటేశ్వర్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్, నెహ్రూయువ కేంద్రం కోఆర్డినేటర్ ఎన్ఎస్ మనోరంజన్ చేతుల మీదుగా బహుమతులు అందించనున్నట్లు కళాశాల ప్రోగ్రాం అధికారులు పల్లెర్ల శంకరయ్య, ఎం సోమయ్య, రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు పల్లెర్ల శంకరయ్య 9441332696, ఎం సోమయ్య 99948048949 నంబర్లలో సంప్రదించాలని కోరారు.


Fri, 05 October 2018 epaper.ntnews.com/c/3

News Published in Andhrajyothi, Sakshi and Namasthe Telangana E papers

## RALLY FOR PEACE ON THE EVE OF 150 BIRTH ANNIVERSARY OF GANDHI

**05-10-2018**

{Collaboration with Nehru Yuva Kendra Ministry of Youth Affairs & Sports}



### వివక్షను ఎదిరించి గాంధీ.. మహాత్ముడయ్యారు

రెడ్డికాలనీ, అక్టోబర్ 05: ఆనాడు గాంధీజీ వివక్షను ఎదిరించి మహాత్ముడయ్యారని, నేటి యువత సైతం వివక్షను ఎదుర్కొని స్వేచ్ఛతో కూడిన సమానత్వ అవకాశాలను అందుకోవాలని వరంగల్ నెహ్రూ యువ కేంద్రం యూత్ కో-ఆర్డినేటర్ ఎస్ఎస్ మనోరంజన్ పిలుపునిచ్చారు. శుక్రవారం హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాంధీ 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పూర్వ వరంగల్ జిల్లా స్థాయి డిగ్రీ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. అనంతరం కేడీసీ నుంచి పబ్లిక్ గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేడీసీ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి పల్లెర్ల శంకర్యను, ఆర్ట్స్ కళాశాల హిందీ లెక్చరర్ డాక్టర్ రమాదేవి, సంస్కృతం లెక్చరర్ డాక్టర్ జ్యోత్స్న, కళాశాల అటెండర్ చీపురు భాస్కర్, రమణలను శాలువాలతో సత్కరించారు.

Sat, 06 October 2018
epaper.ntnews.com/c/32876




Mahatma Gandhi 150th Birth Day Celebrations and Rally for Peace

News coverage of Rally for Peace published in Namasthe Telangana

# గాంధీజీపై విద్యార్థులకు పోటీలు

**కేయూ క్యాంపస్, అక్టోబరు 5 :** యువత వివక్ష ఏ రీతిలో ఉన్నా స్వేచ్ఛతో కూడిన సమానత్వ అవకాశాలను అందుకోవాలని వరంగల్ నెహ్రూ యువ కేంద్రం యూత్ కోఆర్డినేటర్ ఎన్ఎస్ మనోరంజన్ యువతకు పిలుపునిచ్చారు. హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పల్లెర్ల శంకరయ్యఅధ్యక్షతన విద్యార్థులకు గాంధీజీపై వ్యాస రచన, వ్యకృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల హిందీ సంస్కృత లెక్చలర్లు రామదేవి, జోత్స్న, కళాశాల ఆఫీస్ సబార్డినేట్ భాస్కర్‌ను సన్మానించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సోమయ్య, రాంబాబు, ఎన్వైకే వలంటీర్ సురేశ్, శ్రీకాంత్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు డి.నాగరాజు, కె.సాయికుమార్, ఎ.అనిల్, రాకేశ్, హర్షవర్ధన్, అనిల్, పవన్, కారు విజయ్, తులసి, మౌనిక పాల్గొన్నారు.



**విద్యార్థికి బహుమతిని ఇస్తున్న శంకర్, మనోరంజన్**

ఆంధ్రజ్యోతి Sat, 06 October 2018
https://epaper.andhrajyothy.com/c/3287

V. Mounika Received prize from Manoranjan, Director Nehru Yuvaka Kendra Warangal on 05-10-2018- News coverage in Andhrajyothi E paper

## N LIST TOP 2 COLLEGE USERS IN NATIONAL LEVEL

### 10-10-2018

Hon’ble Commissioner of Collegiate Education Telangana , Sri. Naveen Mittal ji visited Kakatiya Government College on 10-10-2018 College. He appreciated the Principal and faculty members for their efforts in making the college 2nd highest student’s enrollment through DOST (Degree online services Telangana).

He also appreciated P. Shankaraiah NSS II (Social Sciences) Programme officer & Librarian for making the college N List Top 2nd College users at National Level. Sri. Naveen Mittal, Commissioner, B. Darzan RJD, Dr. P. Venkateshwarlu, Princiapal, Faculty members and students were present in the programme.

# కేడీసీ డిజిటల్ లైబ్రరీ మోడల్‌గా నిలిచింది

## తెలంగాణ కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ మిట్టల్

**కేయూ క్యాంపస్, అక్టోబర్ 10 :** హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ కాలేజియేట్ కమిషనర్ నవీన్ మిట్టల్ పర్యటించారు. కళాశాల అంతా కలియ తిరిగి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. రాష్ట్రంలోనే ఈ ఏడాది దోస్త్ ద్వారా అత్యధిక మంది విద్యార్థులు కేడీసీలో అడ్మిషన్లు పొందడంపై హర్షం వ్యక్తం చేశారు. కేడీసీ లైబ్రరీ జాతీయస్థాయిలో ఈ లైబ్రరీ విధానంలో గుర్తింపు పొందినందుకు సంతోషం వ్యక్తం చేశారు. రూసా నిధులతో నిర్మించిన భవనాలు పరిశీలించారు. టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు సమర్పించిన ప్రతిపాదనల మేరకు తక్షణమే అవసరం ఉన్న పనులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థులు అత్యున్నత సేవలందించాలని అధ్యాపకులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్జేడీ డాక్టర్ బి.దర్జన్, అధ్యాపకులు, లైబ్రేరియన్ పల్లెర్ల శంకరయ్య, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

**కేయూలో...**



ఆంధ్రజ్యోతి Thu, 11 October 2018
https://epaper.andhrajyothy.com/c/33014657

Sri. Naveen Mittal, Commissioner of Collegiate Education Telangana visited Kakatiya Government College on 10-10-2018

## News Coverage

# కేడీసీని తనిఖీ

విద్యారణ్యపురి: హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తెలంగాణ కళాశాల విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్ బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. కళాశాల విద్యార్థులు, సిబ్బంది, బోధన, బోధనేతర తదితర విషయాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉన్నత విద్య జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ధర్మ కేడీసీ ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లుతో కళాశాలకు సంబంధించిన పలు అంశాలపై సమీక్షించారు. విద్యార్థుల సౌకర్యార్థం పలు పెండింగ్ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. డిగ్రీ ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు బాగా వచ్చాయని రాష్ట్రంలోని ఈ ప్రభుత్వ కళాశాల ప్రథమ స్థానంలో ఉందని ప్రిన్సిపాల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కేడీసీలోని గ్రంథాలయం, డిజిటల్ లైబ్రరీ, ల్యాబ్స్, క్రీడా మైదానం, రూసా నిధుల ద్వారా నిర్మించిన భవనంను సందర్శించి పరిశీలించారు. కమిషనర్‌ను ఆకస్మిక సందర్శన సందర్భంగా జీసీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు అల్లాల సంజీవయ్య, అధ్యాపకుడు అనుమకుమార్, ఐక్యూఏసీ కన్వీనర్ రమేష్‌బాబు, ఎన్‌సీసీ అధికారి డాక్టర్ జె. చిన్నా, ఎన్ఎస్ఎస్ పీఓలు శంకరయ్య, సోమయ్య, ఫిజికల్ డైరెక్టర్ సోమన్న తదితరులు పాల్గొన్నారు.

గురువారం 11, అక్టోబర్ 2018- వరంగల్ అర్బన్ నమస్తే తెలంగాణ 7

# కేడీసీని సందర్శించిన కమిషనర్ నవీన్ మిట్టల్

రెడ్డికాలనీ, అక్టోబర్ 10 : తెలంగాణ కళాశాల విద్యాకమిషనర్ నవీన్ మిట్టల్ హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు. కళాశాల గ్రంథాలయం, డిజిటల్ లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, క్రీడా మైదానం, రూసా బిల్డింగ్‌లను, సైన్స్ ల్యాబ్‌లను ఆయన సందర్శించి ప్రతిదాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థుల సంఖ్య, బోధన, బోధనేతర సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ డాక్టర్ ధర్మ, కళాశాల ప్రిన్సిపాల్ పాము వెంకటేశ్వర్లతో ఆయన సమీక్షించారు. కళాశాల సిబ్బంది పనితీరు, విద్యార్థుల సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. డిగ్రీ ప్రథమ సంవత్సరం అడ్మిషన్ల విషయం కేడీసీ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో ఉందని హర్షం వ్యక్తం చేశారు. కళాశాల గ్రంథాలయం జాతీయస్థాయిలో రెండవస్థానంలో ఉందని కళాశాల ప్రిన్సిపాల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా కళాశాల లైబ్రేరియన్ పల్లెర్ల శంకరయ్యను అభినందించారు. ప్రతి ప్రభుత్వ కళాశాలలో అమలు చేసేందుకు ఇక్కడ ఉపయోగించిన విధి, విధానాలు చర్చించేందుకు రాష్ట్రస్థాయి వర్క్‌షాపు ఏర్పాటుకు అనుమతించినట్లు, అలాగే కళాశాలకు అదనపు తరగతి గదులు, కంప్యూటర్, నాన్‌టీచింగ్ సిబ్బంది, అదనపు నిధుల మంజూరు పట్ల సానుకూలంగా స్పందించినట్లు ప్రిన్సిపాల్ పాము వెంకటేశ్వర్లు తెలిపారు. కమిషనర్ వెంట జీసీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు సంజీవయ్య, సీనియర్ అధ్యాపకులు అనుమకుమార్, ఐక్యూఏసీ కన్వీనర్ రమేష్ బాబు, ఎన్‌సీసీ అధికారి జె.చిన్నా, ఎన్ఎస్ఎస్ పీఓలు సోమయ్య, శంకరయ్య, రాజు, సంపత్ రెడ్డి, నరేందర్‌రెడ్డి, సునీత, పల్లవి, ఫిజికల్ డైరెక్టర్ సోమన్న, వైస్ ప్రిన్సిపాల్ సురేష్‌బాబు, లైబ్రేరియన్ పల్లెర్ల శంకరయ్య, ఏవో అనిత, సిబ్బంది పాల్గొన్నారు.



కేడీసీ భవనాన్ని పరిశీలిస్తున్న నవీన్ మిట్టల్

Thu, 11 October 2018
epaper.namasthetelangaana.com/c/33014415

News coverage of Commissioner of Collegiate Education Sri. Naveen Mittal Ji Visit to KGC Hanamkonda, news published in Namasthe Telangana E paper on 11-10-2018

# కేడీసీని తనిఖీ చేసిన నవీన్ మిట్టల్

**విద్యారణ్యపురి:** హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తెలంగాణ కళాశాల విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్ బుధవారం అకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. కళాశాల విద్యార్థులు, సిబ్బంది, బోధన, బోధనేతర తదితర విషయాలపై అడిగి తె లుసుకున్నారు. ఈ సందర్భంగా ఉన్నత విద్య జాయింట్ డైరెక్టర్ డాక్టర్ దర్జన్ కేడీసీ ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లుతో కళాశాలకు సంబంధించిన పలు అంశాలపై సమీక్షించారు. విద్యార్థుల సౌకర్యార్థం పలు పెండింగ్ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. డిగ్రీ ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు బాగా వచ్చాయని రాష్ట్రంలోని ఈ ప్రభుత్వ కళాశాల ప్రథమ స్థానంలో ఉందని ప్రిన్సిపాల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కేడీసీలోని గ్రంథాలయం, డిజిటల్ లైబ్రరీ, ల్యాబ్స్, క్రీడా మైదానం, రూసా నిధుల ద్వారా నిర్మించిన భవనంను సందర్శించి పరిశీలించారు. కమిషనర్‌ను అకస్మిక సందర్శన సందర్భంగా జీసీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు అల్వాల సంజీవయ్య, అధ్యాపకుడు అనుమకుమార్, ఐక్యూఏసీ కన్వీనర్ రమేష్‌బాబు, ఎన్‌సీసీ అధికారి డాక్టర్ జె. చిన్నా, ఎన్ఎస్ఎస్ పీఓలు శంకరయ్య, సోమయ్య, ఫిజికల్ డైరెక్టర్ సోమన్న తదితరులు పాల్గొన్నారు.



**అధ్యాపకులతో నవీన్‌మిట్టల్**

**హన్మకొండ:** హన్మకొండ వడ్డేపల్లిలోని పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కాలేజీని రాష్ట్ర ఉన్నత విద్య కమిషనర్ బుదవారం ఆకస్మిక తనిఖీ చేశారు. కళాశాలకు చేరుకున్న నవీన్‌మిట్టల్ కళాశాలను పూర్తిగా పరిశీలించారు. కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. విద్యార్థుల సంఖ్య, సమస్యలు, సౌకర్యాలు, ఇతర వివరాలు ప్రిన్సిపాల్ ఇందిర, అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ సాయన్న, ఆర్‌జేడీ దర్జన్, ప్రిన్సిపాల్ జి.ఇందిర, వైస్ ప్రిన్సిపాల్ లీల, రూస రాష్ట్ర కో ఆర్డినేటర్ సౌందర్య జోసెఫ్, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ మార్క శంకరనారాయణ పాల్గొన్నారు.

సాక్షి Thu, 11 October 2018
https://epaper.sakshi.com/c/33014521

Press coverage of Commissioner of collegiate education Sri Naveen Mittal ji visit News published in Sakshi E Paper on 11-10-2018

# INSTALLATION OF RO DRINKING WATER PLANT

## 30-10-2018

### {In collaboration with Members of Parliament Local Area Development Scheme}

Two RO plants were installed in the college by MPLADS (Member of Parliament Local Area Development Scheme) Warangal for commendable extension services of NSS Units to the society.

Hon'ble MP Pasunoori Dayakar has allotted the funds for the installation of two RO Plants. Total 2800 students benefitted by these plants. Principal, Dr. P. Venkateshwarlu, NSS programme officers, P. Shankaraiah, Dr. Rambabu, Dr. Somaiah, Faculty members and students participated in the event.



Dr. P. Venkateshwarlu Principal, Faculty members and students at RO Drinking Plant on 31-10-2018

# MPLADs for the Installation of 500 Liters (2) capacity RO Plants in the Academic year of 2018-19

**PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR (PLG):WARANGAL (U)**
**PRESENT: Smt. Amrapali Kata I.A.S.,**

**Rc.No.80/MPLADS/WGL/CPO/2015-16** **Dated:21-08-2018**

**Sub:-** **MPLADS – 2015-16** - Sri. Pasunoori Dayakar, Hon'ble MP (LS) Warangal – Certain work proposed for sanction under MPLADS – Administrative Sanction accorded – Orders - Issued.

**Read:-** 1. Revised Guidelines on MPLADS for the month of June 2016.
2. Hon'ble MP (LS) Warangal Lr.No.4558/MP-WGL/MPLADS/18/ 2015-16, Dt:31-07-2018 (Received on 10-08-2018).
3. This office letter even no., dt:30-07-2018.
4. Estimates received from the concerned executing agencies, Dt:14-08-2018.

*****

**ORDER**:-

In the reference 2nd read above, Sri Pasunoori Dayakar, Hon'ble MP(LS) Warangal has proposed the following (2) works with an estimated cost of **Rs.7.10 Lakhs (Rupees Seven Lakhs Ten Thousand Only)** for according Administrative sanction under MPLADS funds for the year 2015-16.

(Rs. In Lakhs)

| Sl. No. | Id. No. | Name of the Mandal | Description of the work | Estimated cost | Executing Agency |
|---|---|---|---|---|---|
| 1 | 146 | Hanamkonda | Installation of 500 Liters capacity R.O. Plant with Bore and Motor at DIET College, Hanamkonda of Warangal (Urban) District | 3.55 | Principal DIET College, Hanamkonda |
| 2 | 147 | Hanamkonda | Installation of 500 Liters capacity R.O. Plant with Bore and Motor at Kakatiya Degree College, Hanamkonda of Warangal (Urban) District | 3.55 | Principal Kakatiya Degree College, Hanamkonda |
| | | | **TOTAL** | **7.10** | |

Therefore, administrative sanction is hereby accorded for the above (2) works with an estimated cost of **Rs.7,24,200/- (Rupees Seven Lakhs Twenty Four Thousand and Two Hundred Only) including 2% administrative expenses amount** with MPLAD funds of MP (LS) Warangal during the year 2015-16.


Out of **Rs.7,24,200/-** an amount of **Rs.7,10,000/-** shall be utilized by the executing agency for execution of the above work and of **Rs.14,200/- (Rupees Fourteen Thousand Two Hundred Only)** shall be utilized towards 2% administrative expenditure to the Chief Planning Officer, Warangal (Urban) District.

The above sanctioned works should be grounded duly following the established procedure, departmental norms and MPLADS guidelines strictly while obtaining technical sanction from the competent authority.

The executive agency is hereby directed to comply with the following conditions as per MPLADS guidelines.

DESPATCHED
23/8/18

## News Coverage on 01-11-2018



# కేడీసీలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం

NSS Unit II (Social Sciences) in collaboration with NSS Cell Kakatiya University and Nehru Yuvaka Kendra (NYK) jointly organized District level Youth Parliament on 20-12-2018. This event was conducted only in 15 selected Government Degree colleges of Telangana State and Kakatiya Government  College Hanamkonda grabbed this opportunity. The inagural ceremony and unviel of brouchure was conducted on 12-01-2019.




NSS Unit II Programme officer P. Shankaraiah addressing in District Youth Parliament Inauguration Ceremony on 12-01-2019 at KGC, Hanamkonda




S. Kamalakar Assistant Professor of Political Science, explaining the Parliamentary system in India



కార్యక్రమంలో మాట్లాడుతున్న జ్యోతి

# యువత చేతుల్లోనే దేశ భవిష్యత్

**కేయూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ సుంకరి జ్యోతి**

రెడ్డికాలనీ, జనవరి 12 : దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని, యువతను అన్ని విధాలా ప్రోత్సహించినప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కాకతీయ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ సుంకరి జ్యోతి అన్నారు. శనివారం హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ పాము వెంకటేశ్వర్లు అధ్యక్షతన డిస్ట్రిక్ట్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ -2019 అధికారిక ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జ్యోతి మాట్లాడుతూ కేడీసీ డిస్ట్రిక్ట్ లెవల్ యూత్ పార్లమెంట్ ఈనెల 25 నిర్వహించుటకు ప్రభుత్వం అనుమతిచ్చిందని, తెలంగాణ స్టేట్ లెవెల్ యూత్ పార్లమెంట్ కేయూలో ఫిబ్రవరి 7న జరుగుతుందని, యువత ఈ ప్రోగ్రాం ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ యూత్ పార్లమెంట్ కార్యక్రమ నోడల్ అధికారి పల్లెర్ల శంకరయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన 15 కళాశాలల్లో జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ కార్యక్రమం జరుగుతుందని, కేడీసీలో ఈనెల 25న వరంగల్ పూర్వ జిల్లాస్థాయిలో 18 నుంచి 25 ఏళ్ల యువతీయువకులకు ఆన్లైన్(డిజిటల్ స్క్రీనింగ్) వాక్ ఇన్ ద్వారా నేరుగా పాల్గొనవచ్చని తెలిపారు. ఆన్లైన్ కోసం వెబ్ ఇంగ్లిష్, హిందీతో పాటు తెలుగులో కూడా మాట్లాడవచ్చని తెలిపారు. ఆన్లైన్ కోసం తమ పేర్లను 18 వరకు వెబ్సైట్ mygovsite(innovate.mygov.in/youth-parliament లో నమోదు చేసుకోవాలన్నారు. వాక్ ఇన్ సెలెక్షన్స్ ఈనెల 17, 18, 19 తేదీల్లో జరుగుతాయని పూర్తి వివరాలకు 94413-32696నంబర్లో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం కో ఆర్డినేటర్ ఎన్ఎస్ మనోరంజన్, ప్రోగ్రాం అధికారులు సోమయ్య, డాక్టర్ రాంబాబు, స్టాఫ్ సెక్రటరీ మురళీధర్, అధ్యాపకులు కమలాకర్, మల్లేశం, వలంటీర్లు ఎస్.చంద్రు, రామారావు, బోగం తిరుపతి, కుమారస్వామి, విజయ్, రాకేష్, రాజు, సుచరిత, అంకిత్, చీపురు భాస్కర, కారు విజయ్ పాల్గొన్నారు.

Sun, 13 January 2019
https://epaper.ntnews.com/c/35738275

Press Coverage on the event of “District Youth Festival” in Namasthe Telangana E Paper on 13-01-2019

ఆదివారం 13 జనవరి 2019 ఈనాడు

# నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోండి

## కేయూ ఎన్ఎస్ఎస్ సమన్వయకురాలు డాక్టర్ జ్యోతి

**విద్యానగర్, న్యూస్‌టుడే :** దేశ భవిష్యత్తు నేటి యువత చేతుల్లోనే ఉందని, అందుకే ఇప్పటి నుంచే సరైన నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సమన్వయకురాలు డాక్టర్ సుంకరి జ్యోతి అన్నారు. హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాలలో జిల్లా యూత్ పార్లమెంట్ ఫెస్టివల్-2019 అధికారిక ప్రారంభ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. జ్యోతి మాట్లాడుతూ.. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ వారు యూత్ పార్లమెంట్‌కు శ్రీకారం చుట్టారన్నారు. కాకతీయ ప్రభుత్వ కళాశాలలో జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్‌ను ఈ నెల 25న నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి యూత్ పార్లమెంట్ ఫిబ్రవరి 7న కేయూలో జరుగుతుందన్నారు. ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై పూర్తి స్థాయిలో అవగాహన కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమ నోడల్ అధికారి పల్లెర్ల శంకరయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన 15 కళాశాలల్లో జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్‌ను నిర్వహిస్తున్నారన్నారు. ఉమ్మడి జిల్లాలోని 18-25 ఏళ్ల యువతీయువకులు ఇందులో పాల్గొనవచ్చన్నారు. పూర్తి వివరాలకు 94413 32696 నంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం సమన్వయకులు ఎన్.ఎస్.మనోరంజన్, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారులు సోమయ్య, రాంబాబు, మురళీధర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు వివేకానంద స్వామి చిత్రపటం వద్ద నివాళులర్పించారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ జ్యోతి

Dr. Jyothi NSS Cell Coordinator, Kakatiya University (TS) explaining the need for Leader ship qualities among the students - News coverage on Youth Parliament in Enaadu E Paper on 13-01-2019

## UNVEIL OF WALL POSTERS OF DISTRICT LEVEL YOUTH PARLIAMENT

**16-01-2019**



Dr. Manoranjan NYK Coordinator, Dr. S. Jyothi NSS Cell Coordinator, KU and P. Shankaraiah NSS Progamme officer unveiled the Wall Posters on 16-01-2019 regarding District level Youth Parliament. The NSS volunteers involved in supplying the posters to all degree colleges of erstwhile Warangal District.



### 25న జిల్లాస్థాయి యూత్ పార్లమెంట్

**కేయుక్యాంపస్, జనవరి 16 (ప్రభన్యూస్):** ఈ నెల 25వ తేదిన జరుగనున్న జిల్లా స్థాయి యూత్ పార్లమెంటు ప్రొగ్రాంలో పాల్గొనుటకు ఈ నెల 19వ తేది నుండి హన్మకొండలోని కాకతీయ డిగ్రీ కాలేజీ నందు పేర్లు నమోదు చేసుకోవచ్చని విశ్వ విద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం కో ఆర్డినేటర్ ఒక గోడ పత్రికను బుధవారం ఆవిష్కరించారు. డా. సుంకరి జ్యోతితో పాటు యూ త్ పార్లమెంటు జిల్లా నోడల అధికారి పల్లెర్ల శంకరయ్య, నెహ్రూ యువ కేంద్ర యూత్ కో ఆర్డినేటర్ ఎస్ఎస్. మనోరంజన్ పాల్గొన్నారు. 18 నుంచి 25 సంవత్సరాలలోపు ఉన్న జిల్లా యువత, జాతీయ సేవా పథకం, నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్స్ వినియోగించుకోవాలని డా. ఎస్. జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు.

గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

Thu, 17 January 2019
epaper.prabhanews.com/c/35843557

News published on unveil of posters published in Andhra Prabha E Paper on 17-01-2019



National Social Service programme coordinator of Kakatiya University (KU) Dr Sunkari Jyothy releasing the posters 'Be the Voice of India' in Warangal on Wednesday

# A dais for youth

OUR BUREAU

**Warangal:** Here is an opportunity for the youth aged between 18 and less than 25 years to share their ideas on how to make India better, National Social Service programme coordinator of Kakatiya University (KU) Dr Sunkari Jyothy, Youth Parliament District Nodal Officer P Shankaraiah and Nehru Yuva Kendram Youth Coordinator S Manoranjan said.

Releasing the posters 'Be the voice of India' here on Wednesday, Jyothy said that interested youth can participate in the district-level Youth Parliament Programme which would be organised on January 25. "The National Youth Parliament Festival is intended to encourage the youth to engage with public issues, understand the common man's point of view, form their opinions and express it in an articulate manner. It will develop and enhance decision making abilities of the lawmakers," Jyothy said.

On the occasion, she disclosed four topics – 1) Socio-economic empowerment: Inclusion of the marginalized sections, 2) Enhancing women empowerment: Beti Bachao to Sukanya Samridhi to Mudra, 3) Ensuring 'ease of living for all citizens, and 4) Arresting corruption through zero tolerance policy – from which the participants can choose.

The participants need to speak on one of these topics either in Telugu or English or Hindi for a minimum of 90 seconds to a maximum of 120 seconds. The participants will first be selected at the district level to ultimately qualify to compete at the national level. The winners at the national level will get a cash reward of Rs 2 lakh, Rs 1.50 lakh and Rs 1 lakh.

For further details, the interested persons can browse https://innovate.mygov.in/youth-parliament/

HANS INDIA Thu, 17 January 2019
https://epaper.thehansindia.com/c/35843863

Unveil of Wall paper on District level Youth Parliament on 16-01-2018- News coverage in Andhrprabha e paper and The Hans of India E paper

## DISTRICT LEVEL YOUTH PARLIAMENT – SCREENING COMMITTEE SELECTIONS – Day I

**18-01-2019**

{Collaboration with Nehru Yuva Kendra, Ministry of Youth Affairs and Sports}

The NSS Unit II (Social Sciences), Nehru Yuva Kendra acted as screening committee for selection of youth coming from various degree colleges for the event. Dr. B. Ramesh, B. Murali, Dr. B. Nainadevi and Programme Officer P. Shankaraiah were the members of screening committee. Total 150 students attended the programme for selections.

# 25న యూత్ పార్లమెంట్ పోటీలు



ఎంపికలు నిర్వహిస్తున్న స్క్రీనింగ్ కమిటీ బాధ్యులు

విద్యారణ్యపురి: హన్మకొండలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 25న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో పాల్గొనే వారిని శుక్రవారం ఎంపిక చేశారు. మొదటి రోజు వివిధ కళాశాలల నుంచి యువతీ యువకులు రాగా స్క్రీనింగ్ కమిటీ 29 మందిని సెలక్ట్ చేసింది. మరికొందరిని ఎంపిక చేయాల్సి ఉందని యూత్ పార్లమెంట్ నోడల్ అధికారి పి.శంకరయ్య తెలిపారు. స్క్రీనింగ్ కమిటీలో అధ్యాపకులు మల్లేశం, కమలాకర్, మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ రమేష్‌బాబు, డాక్టర్ వినోద్‌రరావు, మురళీధర్, సీనియర్ వలంటీర్లు ఎస్.చంద్రుదొడ్డి నాగరాజు, పిట్ట అరుణ్‌రాజు పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు. యువతలో సృజనాత్మకత, ఆలోచించిన విధానాన్ని పెంపొందించేందుకు యూత్ పార్లమెంట్ పోటీలు నిర్వహిస్తున్నామని, డిజిటల్ స్క్రీనింగ్ చివరి గడువు 20వ తేదీ వరకు ఉందని వివరించారు.

సాక్షి Sat, 19 January 2019
https://epaper.sakshi.com/c/35908535

News coverage on the event of screening test for District level youth Parliament on 19-01-2019

## DISTRICT LEVEL YOUTH PARLIAMENT – SCREENING COMMITTEE SELECTIONS – Day II on 18.01.2019

### {Collaboration with Nehru Yuva Kendra, Ministry of Youth Affairs and Sports}

A huge response was seen for selection of District level Youth Parliament for consecutive second day conducted by the NSS Unit II (Social Sciences) and NYK Hanamkonda. Dr. N. Sanjeevaiah, Dr. B. Ramesh B. Murali, Dr. B. Nainadevi and Programme Officer P. Shankaraiah were the members of Screening committee. Total 130 students attended the programme for selections.




Dr. A. Sanjeevaiah, Telangana Government College Teachers Association President explained the leadership qualities for nation's building on 18-01-2019



# ఉత్తమ నాయకులుగా ఎదగాలి

విద్యారణ్యపురి: యువత ఉత్తమ నాయకులుగా ఎదగాలని సృజనాత్మకంగా ఆలోచించే శక్తిని పెంపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, యూత్ పార్లమెంట్ ముఖ్య సలహాదారు డాక్టర్ అలువాల సంజీవయ్య అన్నారు. ఈనెల 25న జరగనున్న డిస్ట్రిక్ట్ యూత్ పార్లమెంట్ పోటీలకు ఎంపికల ప్రక్రియను హన్మకొండలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం రెండోరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవయ్య మాట్లాడారు. డిజిటల్ ఎంపిక ప్రక్రియ ఈనెల 20న సాయంత్రం 5గంటలకు ముగుస్తుందన్నారు. వాక్ఇన్ ప్రక్రియకు హాజరు కాని వారు డిజిటల్ ప్రక్రియలో తమ వీడియోను అప్‌లోడ్ చేసుకొని తమపేర్లను నమోదు చేసుకోవచ్చునని నెహ్రూ యువకేంద్రం యూత్ కోఆర్డినేటర్ ఎన్ఎస్ మనోరంజన్, యూత్ పార్లమెంట్ నోడల్ అధికారి శంకరయ్య తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియలో అధ్యాపకులు కమలాకర్, మల్లేశం, మధుసూదన్‌రెడ్డి, కవిత, ఇందిర, యూత్ ఫర్ సేవా సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, వివిధ కలాశాలల ప్రోగ్రాం అధికారులు రవినాయక్, అశోక్, శ్రీనివాస్, వలంటీర్లు అనిల్, విజయ్, భాస్కర్, కోటేశ్వర్, చంద్ర, అరుణ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ సంజీవయ్య

సాక్షి Sun, 20 January 2019
https://epaper.sakshi.com/c/35932980

News published in Sakshi E paper

# DISTRICT LEVEL YOUTH PARLIAMENT FESTIVAL 2019

## 25-01-2019

### {Collaboration with Nehru Yuva Kendra, Ministry of Youth Affairs and Sports & NSS Cell Kakatiya University (TS)}

The District level Youth Parliament was held in the seminar hall on 25-01-2019. The objective of the programme is to encourage the students to "Be the voice of New India". The selected students from various colleges participated in the programme and raised their voices for New India.

The Vice Chancellor Dr. P. Sayanna, Retired Professor G. Narasimha Rao, Principal, Dr. P. Venkateshwarlu, NSS Cell Coordinator, Kakatiya University Dr. S. Jyothi, IQAC coordinator Dr. Rambhaskar Raju, Vice Principal Dr. SureshBabu, Dr. N. Sanjeevaiah, Programme Officer P. Shankaraiah, faculty members and students participated in the programme.




NSS cell Coordinator Dr. S. Jyothi, Principal Dr. P. Venkateshwarlu, Vice Principal Dr. Suresh Babu, TGCGTA President A. Sanjeevaih and IQAC Coordinator Dr. Ram Bhaskar Raju graced the dias on 25-01-2019

# Student’s Participation in Youth Parliament

## 25-01-2019






## News Coverage

# CALL TO EMULATE GREAT LEADERS

OUR BUREAU

**Warangal:** Follow the footsteps of leaders who have commitment, Kakatiya University vice-chancellor R Sayanna told the youth, speaking at the District Youth Parliament programme in Hanamkonda on Friday.

"The onus is on youngsters to come up with innovative ideas that change the direction of the country towards unstoppable development," he said. Commitment and discipline is what the youth needs to inculcate, he added.

National Service Scheme (NSS) programme coordinator Sunkari Jyothy explained the importance of the Youth Parliament. "The Youth Parliament provides a platform where students learn about team work, service motto and channeling of their energies," Jyothy said.

In the Youth Parliament programme, as many as 44 youths expressed their voice on different topics. The District Youth Parliament nodal officer Pallerla Shankaraiah said that jury members – Prof Pingali Narasimha Rao, retired police officer Pulla Sanjeev Rao, I&PR publicity officer Srinivas Patel, folk artiste Vallampatla Nageshwar Rao and Koppula Mallesham– have selected the best three performers and they will participate in the State level programme to be held in Kakatiya University on February 7.

Kakatiya Government College principal Dr P Venkateshwarlu, vice-principal Suresh Babu and IQAC convener Ram Bhaskar Raju were among others who were present on the occasion.




**Kakatiya University vice-chancellor R Sayanna addressing the District Youth Parliament programme in Hanamkonda on Friday**

HANS INDIA Sat, 26 January 2019
https://epaper.thehansindia.com/c/36113928

News published in The HansIndia E Paper

# యువత దేశాభివృద్ధికి తోడ్పడాలి

• యూత్ పార్లమెంట్‌లో
కేయూ వీసీ ఆర్.సాయన్న

**విద్యారణ్యపురి:** రాజ్యాంగ స్ఫూర్తి, ప్రజాస్వామ్య విలువలకు యువత కట్టుబడి దేశాభివృద్ధికి తోడ్పడాలని కాకతీయ యూనివర్సిటీ వీసీ ఆర్.సాయన్న అన్నారు. హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్‌లో ఆయన మాట్లాడారు. యువత దేశ, సామాజిక సమస్యలను గుర్తించి వాటికి వినూత్న ఆలోచనలతో పరిష్కార మార్గాలు కనుగొనాలని సూచించారు. కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.జ్యోతి మాట్లాడుతూ యూత్ పార్లమెంట్ లాంటి కార్యక్రమంలో యువత నేర్చుకునే ప్రతి అంశం వారి రాజకీయ, సామాజిక జీవితానికి మార్గదర్శకంగా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా యూత్ పార్లమెంట్ నోడల్ అధికారి పి.శంకరయ్య మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 59 మంది గాను 44 మంది యువత వివిధ అంశాలపై తమ వాయిస్ వినిపించారని,



యూత్ పార్లమెంట్ సమావేశంలో మాట్లాడుతున్న కేయూ వీసీ సాయన్న

ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన వారికి వచ్చేనెల 7న కేయూలో జరిగే యూత్‌పార్లమెంట్‌లో పాల్గొనే అవకాశం ఉందన్నారు. మెరిట్‌జాబితాను కేయూ ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టర్ కార్యాలయానికి పంపుతామని చెప్పారు. యువత జ్యూరీ మెంబర్లుగా కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ పింగిళి నర్సింహారావు, రిటైర్డ్ అడిషనల్ జిల్లా పోలీస్ అధికారి పుల్ల సంజీవరావు, కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీనివాస్ పటేల్, ప్రముఖ కళాకారులు వల్లంపట్ల నాగేశ్వర్‌రావు, అధ్యాపకులు కె.మల్లేశం వ్యవహరించారు. కార్యక్రమంలో కేడీసీ ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ సురేష్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎ.సంజీవయ్య, అధ్యాపకులు డాక్టర్ రాంభాస్కర్, రాజు, సోమయ్య, డాక్టర్ రాంబాబు, మల్లేశం, కమలాకర్, మధుసూదన్ రెడ్డి, డాక్టర్ ప్రభాకర్, సోమనర్సయ్య, డాక్టర్ రమేష్, డాక్టర్ చిన్న, డాక్టర్ బాలయ్య పాల్గొన్నారు.


సాక్షి Sat, 26 January 2019
https://epaper.sakshi.com/c/36114098


News coverage on District level Youth parliament Published in Sakshi E Paper

# యువత మానవీయ విలువలకు ప్రతిబింబం

కేయూ ఉపకులపతి ఆచార్య సాయన్న

**విద్యానగర్, న్యూస్‌టుడే :** మానవీయ విలువల సంస్కృతికి కట్టుబడే ప్రజా ప్రతినిధులకు నేటి యువతరం ప్రతిబింబం కావాలని కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఆర్.సాయన్న అన్నారు. హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు, యూత్ పార్లమెంట్ నోడల్ అధికారి పల్లెర్ల శంకరయ్య ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సాయన్న మాట్లాడుతూ.. యువత దేశంలో ఉన్న సమస్యలను గుర్తించి వినూత్న ఆలోచనలతో వాటి పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని, ప్రజాస్వామ్య గొప్పతనాన్ని, పార్లమెంట్ ప్రాధాన్యాల గురించి పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలని తెలిపారు. కేయూ ఎన్ఎస్ఎస్ కార్యక్రమ సమన్వయకురాలు డాక్టర్ ఎస్.సుంకరి జ్యోతి మాట్లాడుతూ.. యూత్ పార్లమెంట్‌లాంటి అత్యుత్తమ కార్యక్రమంలో పాల్గొని అక్కడ నేర్చుకునే ప్రతి అంశం భవిష్యత్తులో ఉపయోగపడుతుందన్నారు. నోడల్ అధికారి శంకరయ్య మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి మొత్తం 44 మంది యువతీయువకులు పాల్గొని వివిధ అంశాలపై అభిప్రాయాల్ని వెలుబుచ్చారన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ముగ్గురిని ఫిబ్రవరి 7న కేయూలో జరిగే రాష్ట్ర స్థాయి యూత్ పార్లమెంట్‌కు పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమమానికి జ్యూరీ సభ్యులుగా కేయు విశ్రాంత ఆచార్యులు పింగళి నరసింహారావు, విశ్రాంత ఏఎస్పీ పుల్ల సంజీవరావు, సమాచార అధికారి అర్ధ శ్రీనివాస్ పటేల్, కళాకారులు వల్లంపట్ల నాగేశ్వర్‌రావు, అధ్యాపకులు కొప్పుల మల్లేశం వ్యవహరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి.సురేష్‌బాబు, జీసీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎ.సంజీవయ్య, స్టాఫ్ క్లబ్ కార్యదర్శి మురళీధర్, ఐక్యూఏసీ సమన్వయకులు రాంభాస్కర్ రాజు, అధ్యాపకులు సోమయ్య, రాంబాబు, కమలాకర్, మధుసూదన్‌రెడ్డి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఉపకులపతి ఆచార్య సాయన్న

News coverage on District level youth parliament Published in Enaadu E Paper

# DISTRICT LEVEL BEST PROGRAMME OFFICER AWARD

## 26-01- 2019

Kakatiya Government College, Hanamkonda NSS Unit – II Programme Officer Sri P. Shankaraiah received **District Level Best NSS Programme Officer Award** for the year 2018-2019 held at Warangal Police Parade Ground on 26th January, 2019 Republic Day under the category of meritorious Services to the community.



P. Shankaraiah received Best NSS Programme Officers from District Collector Prashanth Jeevan Patel IAS on 26-01-2019



# ఉత్తమ అధికారిగా పల్లెర్ల శంకరయ్య

రెడ్డికాలనీ, జనవరి26: ఉత్తమ అధికారిగా పల్లెర్ల శంకరయ్య అవార్డు అందుకున్నారు. హన్మకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి శంకరయ్య ఉత్తమ సేవలందించినందుకు గాను 70వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, సీపీ రవీందర్ చేతుల మీదుగా శనివారం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అనేక సామాజిక, సాంస్కృతిక, అవగాహన కార్యక్రమాలతో పాటు, జాతీయ సమైక్యత, యూత్ పార్లమెంట్, రక్తదానం, ఎన్నికలు, ఎయిడ్స్ నివారణ వంటి పలు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఉత్తమ అధికారిగా ఎంపికైన శంకరయ్యను కేయూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోర్డినేటర్ డాక్టర్ సుంకరి జ్యోతి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ సురేష్‌బాబు ఇతర అధ్యాపకులు అభినందించారు.



కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న శంకరయ్య

Sun, 27 January 2019
https://epaper.ntnews.com/c/36138885

Best NSS Offiecer -News published in Namasthe telangana e paper on 27-01-2019

2 వరంగల్ అర్బన్ ● ఆదివారం 27 జనవరి 2019 ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

## ప్రతిభావంతులకు ప్రశంసాపత్రాలు




ఆంధ్రజ్యోతి Sun, 27 January 2019
https://epaper.andhrajyothy.com/c/36138987

Best NSS Programme officer -News published in Andhrajyothi e paper on 27-01-2019

# PARIKSHA PE CHARCHA

## 29-01-2019

The Kakatiya Government College Students Watched ***"Pariksha pe Charcha"*** Live programme of Sri. Narendra Modi, Prime Minister of India. The Prime Minister built the confidence among the students through his suggestions. He suggested that every student should prepare timetable and plan of action to get rid of exam phobia. The NSS officers acted as facilitators of the programme. All the students of KGC participate in the programme.

**పరీక్షా పే చర్చ వీక్షించిన విద్యార్థులు**

**విద్యానగర్, న్యూస్‌టుడే** : కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ వారితో పరీక్షా పే చర్చ 2.0 (ముఖాముఖి) కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ వ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో బుధవారం మాట్లాడారు. ఈ సందర్భంగా పరీక్షల సమయంలో ఒత్తిడిని ఎలా అధిగమించాలో తదితర విషయాలపై మోదీ చర్చించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు, అధ్యాపకులు కె.సత్యనారాయణ, గణపతి, శాంసన్, ఇ.సత్యనారాయణ, బీంరావు, సోమన్న, సంజీవయ్య, మురళీధర్, రాంభాస్కర్‌రాజు, పి.శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



మోదీ ముఖాముఖిని వీక్షిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

**ప్రధాని ప్రసంగాన్ని వీక్షించిన కేడీసీ విద్యార్థులు**

**కేయూ క్యాంపస్, జనవరి 29:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ న్యూఢిల్లీ నుంచి దేశ వ్యాప్తంగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి పరీక్ష పర్ చర్చా-2 అనే ప్రత్యేక కార్యక్రమాన్ని హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులు వీక్షించారు. భారత ప్రభుత్వ మానవ వనరులశాఖ వారిచే ఏర్పాటుచేసిన కార్యక్రమం ద్వారా ప్రధాని రానున్న పరీక్షలలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమాన్ని ఏలాంటి ఇబ్బందులు లేకుండా కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ వలంటీర్లు, యూజీసీ కమిటీ కన్వీనర్ కె.సత్యనారాయణ, సభ్యులు గణపతి, శ్యాంసన్, భీంరావు, సోమన్న, జీసీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు అలువాల సంజీవయ్య, స్టాఫ్ సెక్రెటరీ మురళీధర్, ఐక్యూఏసీ కన్వీనర్ రాం భాస్కర్ రాజు, పీఆర్వో, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శంకరయ్య, మహ్మద్ అన్సారీ, రమేశ్‌బాబు, మసద్ అహ్మద్ ముహముద్, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రసంగ వీక్షణంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

ఆంధ్రజ్యోతి Wed, 30 January 2019 https://epaper.andhrajyothy.com/c/3622584

News coverage on " Pariksha pe charcha" in andhra jyothi e paper on 30-01-2019

# STATE YOUTH PARLIAMENT FESTIVAL

## 07-02- 2019

NSS Unit II (Social sciences) actively participated in State Youth Parliament Festival Conducted by NSS Cell Kakatiya Univesity at University auditorium on 07.02.2019. The Programme officer P. Shankaraih received appreciation from Kakatiya University for his commendable contribution for making the event successful. The faculty members of kakatiya Government College, Hanamkonda and volunteers of all NSS Units participated in the programme.




P. Shankaraiah NSS Unit II (Social Sciences) receiving Certificate of Appreciation from Prof Vishnudev, State NSS Programme officer on 07-02-2019



YOUTH AFFAIRS AND SPORTS

CERTIFICATE OF

APPRECIATION

This is presented to

Pallepla Shankaraiah, Programme officer

of Kakatiya Degree college, Unit-II

has actively volunteered in organizing the

"State Youth Parliament" hosted at Kakatiya University, Warangal, T.S.

on 7th February, 2019.

Dr.S.Jyothi
NSS Program Coordinator
Kakatiya University

National Youth Parliament Festival 2019

Prof. P. Vishnu Dev
State NSS Officer
Government of Telangana



NSS programme Officer P. Shankaraiah participating in State level Youth festival




The NSS Unit II (Social Sciences) Programme Officer P. Shankaraiah Participated in the State level Youth Parliament Festival at kakatiya University Warangal on 07-02-2019

# తెలంగాణ యూత్ పార్లమెంట్ సేవలకు గుర్తింపు

రెడ్డికాలనీ : కాకతీయ ప్రభుత్వ కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి పల్లెర్ల శంకరయ్య నేషనల్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్-2019 వరంగల్ ఉమ్మడి జిల్లా నోడల్ అధికారిగా చేసిన సేవలకు గుర్తింపుగా కేయూలో జరిగిన తెలంగాణ స్టేట్ లెవల్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో మెమోంటో, శాలువాతో ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పురుషోత్తం, యూత్ పార్లమెంట్ స్టేట్ నోడల్ ఆఫీసర్ విష్ణుదేవ్, కోఆర్డినేటర్ డాక్టర్ జ్యోతి, కార్యక్రమానికి జ్యూరీగా విచ్చేసిన సర్వోదయ ప్రసాద్ చేతుల మీదుగా అందుకున్నారు. శంకరయ్యను ఈ సందర్భంగా కేడీపీ ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, వలంటీర్లు అభినందించారు.




ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న శంకరయ్య

వరంగల్
Sat, 09 February 2019
https://epaper.ntnews.com/c/36546456

Best organizer of State youth Parliament award received by P. Shankaraiah

News published in Namasthe Telangana

## LEADERSHIP TRAINING IN WOMEN EMPOWERMENT

The JMJ College for Women, Karunapuram has organised a 2-day training programme on "Leadership Training in Women Empowerment" from 15th and 16th March, 2019 at their campus. In this context, NSS Unit-II of KGC Hanamkonda Programme Officer and 20 Volunteers participated in the training programme.



# లీడర్‌షిప్ ట్రెయినింగ్‌కు కేడీసీ విద్యార్థులు

ట్రెయినింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు

**కేయూ క్యాంపస్, మార్చి 15:** కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం రెండో యూనిట్ వలంటీర్లు కరుణాపురంలోని జేఎంజే వుమెన్స్ డిగ్రీ కళాశాలలో జరిగిన లీడర్ షిప్ ట్రెయినింగ్ ఇన్ వుమెన్ ఎంపవర్ మెంట్‌పై జరిగిన శిక్షణ కార్యక్రమానికి ఎంపికై శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ పాము వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పల్లెర్ల శంకరయ్య అభినందించారు. ఎంపికైన విద్యార్థులలో సీనియర్ వలంటీర్లు దొడ్డి నాగరాజు, చంద్రు, సాయికుమార్, మహిళ వలంటీర్లు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 16 March 2019
https://epaper.andhrajyothy.com/c/37634081

News coverage on Training programme on Women empowerment at JMJ college, published in Andhrajyothi E paper

## NATIONAL INTEGRATION CAMP – BALLARI (KARNATAKA)

## 22.02.2019 to 28.02.2019

The Volunteer of NSS Unit II (Social Sciences) M. RamaRao BA II was selected for National Integration camp at Ballari in Karnataka State. The camp was conducted from 22-02-2019 to 28-02-2019. The Principal Dr. P. Venkateshwarlu, NSS Cell Coordinator Dr. S. Jyothi, NSS programme Officer P. Shankaraiah, faculty members and students congratulated him for his success.


Government of Karnataka
STATE NSS CELL
Department of Youth Empowerment & Sports, Govt. of Karnataka
Department of Collegiate Education
S.S.A. GOVERNMENT FIRST GRADE COLLEGE (AUTONOMOUS),
Ballari - NAAC 'A' GRADE
NATIONAL SERVICE SCHEME
In Collaboration with NSS, Vijayanagara Srikrishnadevaraya University, Ballari
National Integration Camp-2019
Certificate
This is to certify that Mr./Ms./Dr./Prof M. RamaRao
NSS Volunteer / Programme Officer / Organizing Committee member
College of Kakatiya Govt Degree College
University University of Kakatiya State has participated in the National Integration Camp - 2019 held at SSA Govt. First Grade College (Autonomous), Ballari, Karnataka State from 22-02-2019 to 28-02-2019

Prof. Ramesh Olekar, NSS Coordinator, Vijayanagara Sri Krishnadevaraya University, Ballari
Dr. Gananatha Shetty Yakkar, State NSS Officer, NSS Cell, Govt. of Karnataka, Bengaluru
Prof. U. Abdul Mutalib, Principal / Director, SSA Govt. First Grade College (Autonomous), Ballari



M. Ramarao BA II year received certificate from Dr. S. Jyothi NSS Cell Coordinator Kakatiya University TS


## SPECIAL WINTER CAMP AT AMBALA VILLAGE

**From 25.03.2019 to 31.03.2019**









### రేపటి నుంచి ఎన్ఎస్ఎస్ శిబిరం

**కేయూ క్యాంపస్, మార్చి 23:** హన్మకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవ పథకం (ఎన్ఎస్ఎస్) రెండో యూనిట్ ఆధ్వర్యంలో ఈనెల 25 తేదీ నుంచి 31 వరకు వరంగల్ అర్బన్ జిల్లా కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో 7 రోజుల ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు కేడీసీ ప్రిన్సిపాల్ పాము వెంకటేశ్వర్లు, ప్రోగ్రాం అధికారి పల్లెర్ల శంకరయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 50 మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో వారం రోజుల పాటు గ్రామంలో శ్రమదానం, ఇంకుడు గుంతల నిర్మాణం, పరిశుభ్రత పచ్చదనం, నీటి సంరక్షణ, పొదుపు, నిరాక్ష్యరాస్యత, ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

ఆంధ్రజ్యోతి Sun, 24 March 2019
https://epaper.andhrajyothy.com/c

News coverage on NSS Winter Camp at Ambala Village published in Andhrajyothi E paper

## INAUGURAL PROGRAMME & MEETING WITH VILLAGE LEADERS

### 25.03.2019

{In collaboration with Ambala Village People}

The Camp began with the inaugural function at ZPPS School at Ambala .The programme was presided by Dr .Pamu Venkateswarlu, Principal, KGC, Hanamkonda . The village Sarpanch along with his team of ward members and MPTC Member were present .Programme Officer, NSS Unit –II, KGC, Hanamkonda has welcomed all the guests and dignitaries and explained the programme schedule of the whole camp in detailThe volunteers conducted a trasact walk in the village to know the socio . economic features of the village.




While addressing students, The Principal Dr. P. Venkateshwarlu highlighted that NSS programme and activities are extremely useful for students in ways to develop their comprehension about village, grassroots issues and various systems of operations which would enrich their intellectual capacity and leadership skills.

# 'గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి'




**సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు**

**కమలాపూర్, మార్చి 25:** గ్రామాల అభివృ ద్ధికి ఎన్ఎస్ఎస్ వలంటీర్లు తమ వంతు సహకారం అందించాలని హన్మకొండ కాకతీయ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు అన్నారు. అంబాల గ్రామంలో సోమవారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పల్లేర్ల శంకరయ్య అధ్యక్షతన వారం రోజుల ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదులకే పరిమితం కాకుండా సేవాభావంతో సమాజ అభివృ ద్ధికి కృషిచేయాలన్నారు. సర్పంచ్ శ్రీరాముల లింగమూర్తి, ఎంపీటీసీ జేరిపోతుల రమేష్, వార్డుసభ్యులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 26 March 2019
https://epaper.andhrajyothy.com/c/379210

News coverage of inaugural session of winter camp at Ambala village in Andhrajyothi e papr

## SWACHH BHARATH PROGRAMME / VISIT TO SCHOOLS

{In collaboration with Ambala Village People}

**26.03.2019**




# సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలి



శ్రమదానం చేస్తున్న వలంటీర్లు

కమలాపూర్: సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని హన్మకొండ కాకతీయ ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పల్లెర్ల శంకరయ్య సూచించారు. కమలాపూర్ మండలంలోని అంబాలలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం మంగళవారం రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన వంతు బాధ్యతగా తమ ఆదాయాన్ని, సమయాన్ని, తెలివి తేటలను కనీసం ఐదు శాతమైనా సమాజాభివృద్ధికి కేటాయించినట్లైతే దేశం అగ్రగామి దేశంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం గ్రామ ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులతో కలిసి ఎన్ఎస్ఎస్ వలంటీర్లు స్థానిక ఉన్నత పాఠశాల, గొల్లపల్లిలోని పోచమ్మ గుడి, హనుమాన్ దేవాలయ పరిసర ప్రాంతాల్లో శ్రమదానం చేసి ముళ్ల పొదలు, చెత్తా చెదారం తొలగించి శుభ్రం చేశారు. సర్పంచ్ లింగమూర్తి, వార్డు సభ్యులు బోయిని శ్రావణ్‌యాదవ్, బేతి మహేందర్, కె.సురేష్, ఇన్‌చార్జి హెచ్ఎం సారంగ పాణి, సీనియర్ వలంటీర్లు వంశీ, నర్సింహా, నాగరాజు, చంద్రు, రాకేష్, తిరుపతి, శైలజ, భాస్కర్, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సాక్షి Wed, 27 March 2019
https://epaper.sakshi.com/c/37956528

News coverage on Shramadan published in Sakshi E paper

## DIGGING PITS FOR RAIN WATER RECHARGE

**27.03.2019**

{In collaboration with Ambala Village People}

Sri P .Shankaraiah, Programme Officer, KGC Hanamkonda explained the importance of rainwater harvesting in winter special camp at Ambala village. The Volunteers constructed 20 pits for water harvesting in the Ambala Village. The villagers also helped the volunteers in this activity.

# నీటి సంరక్షణతోనే మానవ మనుగడ

కమలాపూర్: నీటి సంరక్షణతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని, నీటి కొరత నివారణకు ప్రజలు ఇంటింటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని కాకతీయ ప్రభుత్వ పాఠశాల జాతీయ సేవా పథకం పీఓ పల్లెర్ల శంకరయ్య సూచించారు. కమలాపూర్ మండలంలోని అంబాలలో హన్మకొండ కాకతీయ ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం బుధవారం మూడో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా 50 మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఐదు బృందాలుగా ఏర్పడి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎస్సీ కాలనీ, గొల్లపల్లిలో శ్రమదానంతో ఐదు ఇంకుడు గుంతలు తవ్వారు. అనంతరం పీఓ శంకరయ్య మాట్లాడుతూ నీటి కాలుష్యంతో శుద్ధి చేసిన నీటిని కొనుగోలు చేసి త్రాగాల్సి వస్తోందని, కలుషిత నీటితో అనారోగ్యం భారిన పడుతున్నామని, నీటిని



ఇంకుడు గుంత తవ్వుతున్న వలంటీర్లు

పరిమితంగా, అవసరం మేరకే వాడుకుని రాబోవు తరాల కోసం నీటి నిల్వలు కాపావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సర్పంచ్ లింగమూర్తి, ఎంపీటీసీ సభ్యుడు జె.రమేష్, వార్డు సభ్యుడు శ్రావణ్‌యాదవ్, అధ్యాపకులు కొప్పుల మల్లేశం, కమలాకర్, మధుసూదన్‌రెడ్డి, రమేష్, సీనియర్ వలంటీర్లు గండ్రకోట అనిల్ యాదవ్, రాజు, ప్రభు, సాయికుమార్, పవన్ రచన, రమ్య, మహేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సాక్షి
Thu, 28 March 2019
https://epaper.sakshi.com/c/37983945

News coverage on digging of Water Harvesting pits in Ambala village published in Sakshi E paper

## LITERACY AWARENESS CAMPAIGN

### 28.03.2019

### {In collaboration with Ambala Village People}

Awareness rally on Education & Literacy was organized on 28-03-2019 . Students actively participated in rally programme by raising slogans on Education .S. Kamalakar .Assistant Professor of Political Science gave a speech on the importance of Education. The villagers and NSS volunteers participated in the programme






NSS volunteers creating awareness on Literacy by Rally on 28.03.2019

# అంబాలలో వలంటీర్ల ర్యాలీ




అంబాలలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

**కమలాపూర్, మార్చి 28:** అంబాల గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా గురువారం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు అక్షరాస్యత ర్యాలీని నిర్వహించారు. గ్రామంలో అక్షరాస్యత ప్రాధాన్యతను వివరిస్తూ ప్రధాన వీధుల్లో ర్యాలీ చేపట్టారు. గ్రామంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని సూచించారు. .కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శంకరయ్య, సర్పంచ్ లింగమూర్తి, ఎంపీటీసీ రమేష్, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 29 March 2019
https://epaper.andhrajyothy.com/

News coverage on Literacy campaign published in Andhrajyothi e Paper

# ఎన్ఎస్ఎస్ వలంటీర్ల అక్షరాస్యత ర్యాలీ




ర్యాలీ నిర్వహిస్తున్న వలంటీర్లు, విద్యార్థులు

**కమలాపూర్:** కమలాపూర్ మండలంలోని అంబాలలో హన్మకొండ కాకతీయ ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు గురువారం అక్షరాస్యత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 'పెద్దలు పనికి-పిల్లలు బడికి, ఇల్లాలి చదువు-ఇంటికి వెలుగు, రాత నేర్చుకో-తలరాత మార్చుకో, అందరికి చదువు-అంబాలకు వెలుగు, బాలిక చదువు-ఇంటికి వెలుగు' అనే నినాదాలతో అక్షరాస్యత ప్రాధాన్యతను వివరించారు. సర్పంచ్ లింగమూర్తి మాట్లాడుతూ అంబాలను సంపూర్ణ అక్షరాస్యత గ్రామంగా తీర్చిదిద్దుటకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఎంపీటీసీ సభ్యుడు జేరుపోతుల రమేష్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు చదువుకునేందుకు, అంబాలను బాల కార్మికులు లేని గ్రామంగా తీర్చిదిద్దేందుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పల్లెర్ల శంకరయ్య మాట్లాడుతూ అందరికి అక్షర జ్ఞానం అనే లక్ష్యంతో అవగాహన ర్యాలీలు ఏర్పాటు చేసి సంపూర్ణ అక్షరాస్యతకు ప్రేరేపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం సారంగపాణి, వార్డు సభ్యుడు శ్రావణ్, వలంటీర్లు కుసుమలత, సుమతి, కోటేశ్వర్, సురేష్, శివకృష్ణ, లయ, మానస, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి
Fri, 29 March 2019
https://epaper.sakshi.com/c/38014886

News coverage on Literacy campaign published in Sakshi e Paper

# అక్షరాస్యతతోనే సమాజ అభివృద్ధి

**కమలాపూర్:** అక్షరాస్యతతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని అంబాల సర్పంచ్ లింగమూర్తి అన్నారు. గురువారం మండలంలోని అంబాల గ్రామంలో హన్మకొండ కాకతీయ ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో అక్షరాభ్యాసంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిరక్ష్యరాస్యత నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు డప్పు చప్పుళ్లతో గ్రామంలోని వీధుల్లో ర్యాలీ చేపట్టి గ్రామస్తులను చైతన్యపరిచారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రమేశ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శంకరయ్య, ఉపాధ్యాయులు, వలంటీర్లు తదితరులున్నారు.




అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

నమస్తే తెలంగాణ వరంగల్
Fri, 29 March 2019
https://epaper.ntnews.com/c/38015085

News coverage on Literacy campaign published in Namasthe Telangana e Paper

## SOCIO-ECONOMIC SURVEY

### 29.03.2019

The volunteers conducted a socio economic survey where 150 households were covered randomly in Ambala village based on observation )housing conditions -those having asbestos house with no concrete roof, etc The survey findings revealed the .(. occupation profile, income level, people in productive age in a household, children education, dropout, sanitation and drinking water facilities.

# ప్రజల జీవన విధానంపై వలంటీర్ల సర్వే



వివరాలు సేకరిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

**కమలాపూర్, మార్చి 29:** మండలంలోని అంబాల గ్రామంలో హన్మకొండ కాకతీయ ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా శుక్రవారం వలంటీర్ల సామాజిక సర్వే చేపట్టారు. గ్రామంలో సమగ్ర కుటుంబ సామాజిక, ఆర్థిక పరిస్థితులు, ప్రజల జీవనధారం, వృత్తి, వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం, ప్రభుత్వ పథకాల అమలుతీరు తదితర అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించారు. అనంతరం శ్రమదానం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పి.శంకరయ్య, అధ్యాపకులు డాక్టర్ వినోద్‌రావు, డాక్టర్ కవిత, డాక్టర్ శ్యాం, మురళీధర్, లెఫ్టినెంట్ డాక్టర్ చిన్న, సోమ నర్సయ్య, సోమయ్య, రెడ్డప్ప, డాక్టర్ శరత్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 30 March 2019
https://epaper.andhrajyothy.com/c/38048480

News coverage on Socio Economic Survey Published in Andhrajyothi E Paper

ఈనాడు
epaper.eenadu.net

శనివారం 30 మార్చి, 2019

## వలంటీర్ల సామాజిక సర్వే

**హుజూరాబాద్ పట్టణం:** కమలాపూర్ మండలంలోని అంబాలలో సామాజిక, ఆర్థిక సర్వేను కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పల్లెర్ల శంకరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో భాగంగా బడి మానేసిన పిల్లలు, బాలకార్మికులు, గ్రామ వార్షిక ఆదాయం, ప్రధాన జీవనాధారం తదితర వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు అందించనున్నట్లు తెలిపారు.

Date : 30/03/2019 EditionName : TELANGANA( KARIMNAGAR, HUZURABAD ) PageNo : Page 01

News coverage on Socio Economic Survey Published in Eenadu E Paper

# WOMEN HEALTH AND EDUCATION

## 30.03.2019




Dr. G. Shyamu Assistant Professor Economics explaining the importance of Women Education




Felicitation to Psychiatrist and Personality trainer Dr. B. Gopi

# 'విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుకోవాలి'




విద్యార్థినిని సన్మానిస్తున్న అధ్యాపకులు

**కమలాపూర్, మార్చి 30:** విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని హన్మకొండ పింగిళి మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకుడు శంకర్‌నారాయణ అన్నారు. కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా శనివారం జరిగిన శిక్షణ తరగతుల్లో ఆయన ప్రధాన వక్తగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ప్రశ్నించేతత్వం అలవర్చుకుంటే జ్ఞాన సముపార్జన పెరుగుతుందని తెలిపారు. ఆశాస్త్రీయ విషయాలను నమ్మకుండా విషయ పరిశీలన చేయాలని సూచించారు. విజ్ఞానం పెంచుకునేందుకు నిరంతర పుస్తక పఠనం చేయాలన్నారు. అనంతరం వ్యక్తిత్వ వికాసనిపుణులు డాక్టర్ బి.గోపి మాట్లాడుతూ సమాజసేవ ద్వారా విద్యార్థులకు సంపూర్ణ వ్యక్తిత్వవికాసం అలవడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమను తాము ప్రేమించుకుంటూ ఇతరులను గౌరవించాలని సూచించారు. అనంతరం ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో చక్కగా పాటలు పాడిన విద్యార్థిని శైలజ శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి పల్లెర్ల శంకరయ్య, ఎన్‌ఎస్‌ఎస్ సీనియర్ వలంటీర్లు అనిల్‌యాదవ్, కోటేశ్వర్, రణధీర్, రాకేష్, తిరుపతి, రాజు, ప్రియాంక, మాతృదేవి, రమ్య, దినేష్, రాహుల్, స్రవంతి, వంశీకృష్ణ, వలంటీర్లు పాల్గొన్నారు.


ఆంధ్రజ్యోతి Sun, 31 March 2019
https://epaper.andhrajyothy.com/c/38079181


News coverage on Women Health and Education published in Andhra jyothi E paper

## VALEDICTORY PROGRAMME

**31.03.2019**







G. Anil BA II year receiving Best volunteer appreciation certificate from the Principal Dr. P. Venkateshwarlu on 31.03.2019

# వలంటీర్ల సేవలు అభినందనీయం

## కేడీసీ ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు



**వలంటీర్లకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ప్రిన్సిపాల్**

**కమలాపూర్, మార్చి 31:** అంబాల గ్రామంలో వారంరోజులపాటు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు అందించిన సేవలు అభినందనీయమని హన్మకొండ కాకతీయ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు అన్నారు. అంబాలలో ఆదివారం ఎన్ఎస్ఎస్ శిబిరం ముగింపు సమావేశంలో ప్రిన్సిపాల్ పాల్గొనిమాట్లాడుతూ గ్రామంలో శ్రమదానం, ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించిన వలంటీర్లు క్రమశిక్షణతో ఉన్నతస్థితికి చేరాలన్నారు. శిబిరంలో నేర్చుకున్న విషయాలు జీవిత కాలం ఆచరించాలన్నారు. అనందరం వలంటీర్లకు ధ్రువీకరణపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శంకరయ్య, సర్పంచ్ లింగమూర్తి, ఎంపీటీసీ రమేష్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ గణపతిరావు, డాక్టర్ నల్ల మల్లయ్య, కుమారస్వామి, డాక్టర్ రమేష్ బాబు, అశోక్, సునీత, సత్యనారాయణ, వార్డు సభ్యులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Mon, 01 April 2019
https://epaper.andhrajyothy.com/c/3

New coverage on Valedictory session published in Andhrajyothi e paper